teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి: 04 | సంచిక: 300 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | పేజీలు : 8 | బుధవారం 6 మే 2026 | వెల : 5-00

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad

## పంటలు కొనకుంటే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తాం




- యశ్వంతాపూర్ రైతుల పక్షాన నిలిచిన కేటీర్
- రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

**జనగామ, మే 05 (తీన్మార్ న్యూస్):** జనగామ నియోజకవర్గంలోని యశ్వంతాపూర్ గ్రామంలో 15 రోజులుగా పంట కొనుగోళ్లు లేక తీవ్ర ఇబ్బందులు - మిగతా2లో

## తెలంగాణలో సీఎంఆర్ఎఫ్ ప్రక్షాళన


- సీఎం సహాయనిధి సిఫార్సుల్లో కీలక మార్పులు
- ఇకపై అంతా ఆన్‌లైనే
- అర్హులకే సహాయం చేరేలా నూతన నిబంధనలను
- సిఫార్సుల్లో దళారులకు చెక్
- పారదర్శకంగా దరఖాస్తుల ప్రక్రియ






**హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్)** ఆపదలో ఉన్న వారికి తక్షణ ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకంలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటివరకు చోటుచేసుకున్న అవకతవకలు, రాజకీయ సిఫార్సుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, అర్హులకే సహాయం చేరేలా నూతన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ఇక నుంచి సీఎంఆర్ఎఫ్ ప్రక్రియ మొత్తం డిజిటల్ ఆధారంగానే సాగనుంది. చెక్కుల్లో పేర్లు, మొత్తం తదితర వివరాల్లో పొరపాట్లు ఉంటే గతంలో మాదిరిగా చేతితో సవరించే విధానానికి స్వస్తి పలికారు. కేవలం ఆన్‌లైన్‌లోనే సవరణలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల నిధుల మంజూరులో జాప్యం, మధ్యవర్తుల బెడద తప్పుతుందని అధికారులు భావిస్తున్నారు. సిఫార్సుల వ్యవస్థలోనూ ప్రభుత్వం పారదర్శకతను పెంచింది. గతంలో ఏ ప్రజాప్రతినిధి అయినా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా, ఎవరికైనా సిఫార్సు చేసే అవకాశం ఉండేది. కానీ ఇకపై తమ నియోజకవర్గానికి చెందిన వారికి మాత్రమే సిఫార్సు చేయాల్సి ఉంటుంది. లబ్ధిదారులు సైతం తమ ప్రాంత ఎమ్మెల్యే కార్యాలయం ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. ప్రజాప్రతినిధుల లాగిన్ ద్వారా - మిగతా2లో

## తెలంగాణలో భూ రిజిస్ట్రేషన్లకు బ్రేక్



- మొరాయించిన భూభారతి సర్వర్
- సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద పడిగాపులు
- నిలిచిపోయిన మ్యూటేషన్లు, స్లాట్ బుకింగ్స్
- భూభారతి సామర్థ్యం పెంచాలని ప్రజల డిమాండ్

**తెలంగాణ బ్యూరో, మే 05 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ల ప్రక్రియకు బ్రేక్ పడింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ సర్వర్ సాంకేతిక కారణాలతో మొరాయించడమే ఇందుకు ప్రధాన కారణం. మంగళవారం ఉదయం నుంచే పోర్టల్ పనిచేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వందలాది రిజిస్ట్రేషన్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సర్వర్ డౌన్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద జనం ఉదయం నుంచే - మిగతా2లో



## సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

- మమత సంచలన కామెంట్స్
- మేం ఓడిపోలేదు- మా గెలుపును దొంగలించారు
- అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం
- కేంద్రబలగాలు ఈసీతో కుమ్మక్కయ్యాయి

## బీసీ కులగణన చేపట్టాల్సిందే



- మే 9 నుంచి వీహెచ్ ఆమరణ నిరాహార దీక్ష
- స్పష్టత ఇచ్చాకే ప్రధాని మోదీ రాష్ట్రానికి రావాలి
- వి.హనుమంతరావు డిమాండ్
- కులగణనపై కేంద్రానికి వీహెచ్ అల్టిమేటం

## సన్న వడ్లకు రూ.500 బోనస్ పక్కా



- అప్పుల్లో ఉన్నా రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
- రైతును రాజు చేసే వరకు విశ్రమించం
- నాలుగు రోజుల్లో రైతుల పెండింగ్ సమస్యల పరిష్కారం
- మంత్రి పొంగులేటి హామీ

## బెంగాల్ సీఎం ఎవరు?

- అమిత్ షా చేతిలో ఎంపిక బాధ్యత
- తెరపైకి మహిళల పేర్లు కూడా
- మే 9న సీఎం ప్రమాణస్వీకారం



**న్యూ ఢిల్లీ, మే 05 (తీన్మార్ న్యూస్):** పశ్చిమ బెంగాల్‌లో కమలం పార్టీ ఘన విజయం సాధించింది. తిరుగులేని శక్తిగా నిలిచింది. 294 స్థానాలకు గాను 206 స్థానాలను గెలుచుకుంది. 15 ఏళ్ల తృణమూల్ కంచుకోటను కాషాయ పార్టీ పటాపంచల్ చేసింది. ఎన్నో ఏళ్ల బీజేపీ కల నెరవేరింది. త్వరలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది. మే 9న ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం ఉండొచ్చని వార్తలు - మిగతా2లో




## కోర్టు ఆదేశాల మేరకే ఫాతిమా కాలేజీపై చర్యలు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ
- సర్వే నివేదికపై ఆధారపడనున్న హైడ్రా

## జై శ్రీరాం అంటే పైసలు రాలుతాయా?



- మోడీ వస్తారు.. నాలుగు మాటలు చెప్పి వెళ్తారు
- ఏపీకి కోట్లు, తెలంగాణకు మొండిచెయ్యి
- పుష్కరాల నిధులపై కేంద్రం పక్షపాతం
- మోడీ పర్యటనపై మంత్రి కొండా సంచలన వ్యాఖ్యలు

**హనుమకొండ, మే 05 (తీన్మార్ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన, అలాగే రాష్ట్ర బీజేపీ నేతల తీరుపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. హనుమకొండలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాలో పాల్గొన్న ఆమె.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జై శ్రీరాం అని నినాదాలు చేస్తే పైనుంచి పైసలు పడుతున్నాయా? పథకాలు వస్తున్నాయా? అని ఆమె బీజేపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోడీని రాష్ట్రానికి తీసుకువచ్చి ఓ మీటింగ్ పెట్టిస్తారని, ఆయన హిందీలో నాలుగు మాటలు మాట్లాడి తిరిగి వెళ్లిపోతారని మంత్రి ఎద్దేవా చేశారు. - మిగతా2లో

## జగనన్న టెక్‌ఫోర్స్ ప్రోగ్రాం

విజయవాడ

సామాజిక మాధ్యమాల్లో వైసీపీ యాక్టివిటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా సోషల్ మీడియాను గట్టిగానే వాడుతూ ఉంటుంది పార్టీ. అయితే ప్రజల మీద దాని ప్రభావం దృష్ట్యా ఇక నుంచి నెక్స్ట్ లెవల్‌కు తీసుకువెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోందట అధిష్టానం. జగన్ చేస్తున్న రైతు పరామర్శ యాత్రలు, పీపీపీపై పోరుబాట, పార్టీ పరంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు సోషల్ మీడియా ట్రెండింగ్‌లో ఉంటున్నావాటికి ఇంకా మైలేజ్ రావాల్సి ఉందని, ఆశించిన మేర రాలేదన్న అభిప్రాయం వైసీపీ పెద్దల్లో ఉందట.ఇతర అంశాలు తమ పార్టీ ట్రెండ్స్‌ను బైపాస్ చేస్తున్నాయన్న అభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. రాజకీయ ప్రత్యర్థులు కావాలనే వేరే అంశాలను స్ట్రీమ్‌లైన్‌లోకి తీసుకువచ్చి తమకు రావాల్సిన మైలేజ్‌ను తగ్గిస్తున్నారన్న క్లారిటీకి వచ్చింది ఫ్యాన్ అధినాయకత్వం. అందుకే ఇక కేవలం సభలు, సమావేశాలతోనే సరిపెట్టకుండా టెక్నాలజీ సపోర్ట్‌తో సరికొత్త గేమ్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. దానిపేరే జగనన్న టెక్‌ఫోర్స్ ప్రోగ్రాం. సాధారణ పార్టీ కార్యకర్తలు, పార్టీకి కోర్ సింపతైజర్స్‌గా ఉంటే ఐటీ ప్రొఫెషనల్స్‌ను ఒకే తాటిపైకి తీసుకురావడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డిజిటల్ నిపుణులను ఈ కార్యక్రమంలోకి ఆహ్వానించి వారి నైపుణ్యాన్ని పార్టీ కోసం వాడుకునేలా పక్కా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.దానిద్వారా సోషల్ మీడియాలో పార్టీ ప్రజెన్స్‌ను పెంచడమే కాకుండా ప్రత్యర్థుల ఆరోపణలను తిప్పికొట్టడం, అదే టైంలో? వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనుల్ని కూడా జనంలోకి తీసుకువెళ్ళాలన్న బహుళ లక్ష్యాలను నిర్దేశించుకున్నట్టు తెలుస్తోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే వైసీపీని డిజిటల్‌గా మరింత బలోపేతం చేయాటమే జగనన్న టెక్‌ఫోర్స్ లక్ష్యం. దానికి సంబంధించి ఎలాంటి ముందస్తు హడావిడి చేయకూడదని నిర్ణయించుకున్నారట. స్టార్ట్ అయినప్పటికంటే?.రిజల్ట్ వచ్చినప్పుడు ప్రోగ్రాం పేరు బయటకు రావాలనే కాన్సెప్ట్‌తో సైలెంట్ మోడ్‌లో ఆపరేషన్ మొదలుపెట్టినట్టు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఫీల్డ్ లెవల్‌లో ప్రతి మండలానికి ఒక టెక్ వాలంటీర్‌ను నియమించి.. గ్రౌండ్ నుంచి కేడర్‌కు డిజిటల్ సపోర్ట్ అందించేలా ప్లాన్ సిద్ధం చేశారు. ఆన్ లైన్ రిప్యుటేషన్ మేనేజ్మెంట్?ద్వారా సోషల్ మీడియాలో పార్టీ ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ చేసి వైసీపీకి సంబంధించిన పాజిటివ్ నేరేటివ్ అందరి కంటే ముందు ఉండేలా ప్లాన్ చేయడం ఈ ప్రోగ్రాం ప్రధాన అజెండా. అందుకే ప్రతి మండలం నుంచి యాక్టివ్‌గా ఉండేలా సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్‌ను కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలని భావిస్తోంది వైసీపీ.ఈ ప్రోగ్రాంకు సంబంధించి క్యూఆర్ కోడ్ రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయి. ఇప్పటికే వెబ్‌సైట్లు, క్యూఆర్ కోడ్‌ల ద్వారా భారీ సంఖ్యలో టెక్ వారియర్లను ఆన్‌బోర్డ్ చేస్తోంది.. క్షేత్రస్థాయిలో కేడర్‌కు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే ఈ టెక్ ఫోర్స్ రియాక్ట్ అయ్యి వారికి డిజిటల్ సపోర్ట్ అందిస్తుందట. ఒకవైపు గ్రౌండ్ ఫోర్స్ పని చేస్తుంటే.. మరోవైపు ఈ టెక్నో వారియర్స్ ఆన్‌లైన్‌లో పార్టీకి మద్దతుగా పోరాడతారు. డిజిటల్ యుగంలో మారుతున్న రాజకీయ సమీకరణలకు అనుగుణంగా వైసీపీ తీసుకున్న ఈ నిర్ణయం రాబోయే రోజుల్లో గేమ్ ఛేంజర్ అవుతుందా? సోషల్ మీడియాలో పట్టు పెరుగుతుందా అన్న చర్చలు నడుస్తున్నాయి రాజకీయవర్గాల్లో

## అనంతలో యుద్ధవిమానాలు తయారీ

అనంతపురం

ఏపీకి మరో గుడ్ న్యూస్ అందింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు డిఆర్డిఓ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రక్షణ రంగంతో పాటు ఏరోస్పేస్ లో ముద్ర చాటుకోనుంది ఏపీ. సత్యసాయి జిల్లాలో ఈ పరిశ్రమ ఏర్పాటు కానుంది. సీఎం చంద్రబాబు ఈ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారు. యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయింది. బెంగళూరుకు అతి సమీపంలో సత్యసాయి జిల్లా ఉండడం కలిసి వచ్చే అంశం. రక్షణ రంగంలో భారీ ప్రాజెక్టు జిల్లాకు కేటాయించడం అనేది విశేషమే. ఈ పరిశ్రమ ఏర్పాటుతో జిల్లా కూడా అభివృద్ధి చెందనుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగు పడనున్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో15వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారు. ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానాలు ఇక్కడ తయారు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఇక్కడ ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సీఎం చంద్రబాబు ఈనెల ఈ పరిశ్రమకు సంబంధించి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాకతో దేశంలో రక్షణ రంగం చిత్రపటంలో శ్రీ సత్య సాయి జిల్లాకు చోటు దక్కనుంది. దేశీయంగా అత్యాధునికంగా యుద్ధ విమానాలను ఇక్కడ తయారు చేయనున్నారు. రక్షణ రంగాలకు సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఇండియన్ ఆర్మీ తోపాటు నావి ఈ యుద్ధ విమానాలను వినియోగించుకోనున్నాయి. ప్రస్తుతం వినియోగిస్తున్న సుఖోయ్ ఎస్ యు-30 యుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా ఇక్కడ అత్యాధునిక విమానాలను తయారు చేయనున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం 600 ఎకరాల భూమిని డిఆర్డిఓకు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరార్థం మరో నాలుగు వందల ఎకరాలను అందుబాటులో ఉంచింది. 2029 నాటికి తొలి విమానాన్ని ఆవిష్కరించాలన్నది లక్ష్యం. 2035 నాటికి పూర్తిస్థాయిలో విమాన తయారీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలన్నది టార్గెట్.శ్రీ సత్య సాయి జిల్లాలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతుండడం శుభపరిణామం. ముఖ్యంగా రక్షణ శాఖతోపాటు ఏరోస్పేస్ రంగానికి హబ్ గా మారుతోంది జిల్లా. ఇప్పటికే పాలసముద్రం సమీపంలో 500 కోట్ల రూపాయల పెట్టుబడితో భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ 1000 ఎకరాల్లో డిఫెన్స్ సిస్టం ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసింది. అలాగే మడకశిరలో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టం లిమిటెడ్ 2500 కోట్ల రూపాయలతో.. వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ ఎనర్జిటిక్ తయారీ కాంప్లెక్స్ ను నిర్మించనుంది. ఇప్పుడు డిఆర్డిఓ ఏకంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు సిద్ధపడుతుండడంతో.. రాయలసీమ.. అందులోనూ శ్రీ సత్యసాయి జిల్లా రక్షణ రంగం లో హబ్ గా మారనుందన్నమాట.

## సర్కారీ స్కూళ్లపై టీడీపీ పబ్లిక్ స్టంట్

గుంటూరు

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టామని వైసిపి గొప్పగా చెప్పుకుంది. తన అనుకూల మీడియాలో గొప్పగా రాసుకుంది. ఓ పాఠశాల విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాలను బట్టి పట్టించి.. జగన్ ముందు వల్లె వేయించింది. ఆ విద్యార్థులు మాట్లాడే తీరు.. వ్యవహరిస్తున్న తీరు ఒక రకంగా పిఆర్ స్టంట్ లాగా అనిపించింది. నిజానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడడం మంచిదే. కాకపోతే ఏదో మొక్కుబడి వ్యవహారం లాగా దానిని మార్చడమే అసలైన ఇబ్బంది. వైసిపి దానిని చేసింది. దాని వెనుక ఉన్న అసలు కోణాన్ని నాడు టిడిపి బయట పెట్టింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో విద్యా వ్యవస్థను పూర్తిగా గాడిలో పెట్టేందుకు లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి లేకుండా.. స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేసేలా ప్రణాళికలు రూపొందించారు. మెరుగైన ఫలితాలు సాధ్యం కావాలని వారికి పదే పదే చెప్పేవారు. అలాగని బండెడు చాకిరి చేయాలని అనేవారు కాదు. అందువల్లే ఏపీలో ఈసారి పది ఫలితాలు రికార్డు స్థాయిలో వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంతకుమించి అనే స్థాయిలో మార్కులు సాధించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులకు నిదర్శనంగా నిలిచారు.ఆమధ్య ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాక్ అసెంబ్లీ నిర్వహించింది. కొంతమంది విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసింది అందులో కొంతమంది విద్యార్థులు ఎమ్మెల్యేలుగా.. ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన నాయకులుగా.. ముఖ్యమంత్రిగా.. మంత్రులుగా వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో స్పీకర్ పాత్రలో నటించిన స్వాతి ఇటీవల టెన్త్ ఫలితాలలో టాప్ ర్యాంక్ సాధించింది. ఆమె ఏకంగా 594 మార్కులు పొందింది. ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వీర ఉదయశ్రీ 592 మార్కులు సాధించింది. ప్రతిపక్షపాత్రలో నటించిన సౌమ్య 571 మార్కులు పొందింది. ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా వ్యవహరించినవారు 580 కి పైగా మార్కులు సాధించారు.ఇదంతా కూడా నారా లోకేష్ ముందు చూపుకు నిదర్శనం. ఎందుకంటే పాఠశాలలోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుంది. పాఠశాలలలోనే విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. దీనిని పూర్తిగా నమ్మిన లోకేష్.. అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. అందువల్లే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 10 ఫలితాలలో అద్భుతమైన ఫలితాలను సాధించారు.

## బీసీ కులగణన చేపట్టాల్సిందే

హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్):

బీసీ కులగణన (క్యాస్ట్ సెన్సెస్) విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన తాను ఆమరణ నిరాహార దీక్షకు దిగబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వం నుంచి కులగణనపై స్పష్టమైన హామీ వచ్చే వరకు తన దీక్ష కొనసాగుతుందని తేల్చిచెప్పారు. ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి వీహెచ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి రావాలంటే, అంతకంటే ముందుగానే అనగా 8వ తేదీ లోపు బీసీ కులగణన అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణానికి (ఓసీ) చెందిన రాహుల్ గాంధీ చొరవ తీసుకుని తెలంగాణలో బీసీ కులగణనను చేపడితే.. తనను తాను బీసీగా చెప్పుకునే ప్రధాని మోడీ మాత్రం బీసీల పట్ల ఎందుకు వివక్ష చూపుతున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై వీహెచ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు. ధరల పెరుగుదల కారణంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుందని, ఆ హక్కుల సాధన కోసమే తాను దీక్ష చేపడుతున్నట్లు వి.హనుమంతరావు స్పష్టం చేశారు.

## సన్న వడ్లకు రూ.500 బోనస్ పక్కా



హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్నది పూర్తిస్థాయి రైతు సంక్షేమ పాలన అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అన్నదాతల శ్రేయస్సే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. రైతులకున్న ఎలాంటి పెండింగ్ సమస్యలైనా రాబోయే మూడు, నాలుగు రోజుల్లోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలన్నీ ప్రతి అర్హుడైన రైతుకూ అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ?గత ప్రభుత్వ వ్యవసాయ విధానాలపై మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వం కేవలం రూ.లక్ష రుణమాఫీ చేయడానికి పదేళ్ల సుదీర్ఘ సమయం తీసుకుందని గుర్తుచేశారు. కానీ, తమ ప్రభుత్వం ఖజానా అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీని చెల్లించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అని రైతులను భయభ్రాంతులకు గురిచేసిన పరిస్థితులు ఉండేవని, కానీ నేడు తమ ప్రభుత్వం వరి వేసిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ కూడా కచ్చితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. ?రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను కూడా ప్రభుత్వమే పంపిణీ చేస్తోందని తెలిపారు. రైతును రాజుగా చూడాలన్నదే తమ ప్రభుత్వ అంతిమ లక్ష్యమని, అది నెరవేరే వరకు తాము విశ్రమించబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## పంటలు కొనకుంటే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

పడుతున్న రైతులను మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కలిసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా వాళ్లు కూడా స్పందించకపోవడం శోచనీయం అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుండే మార్క్‌ఫెడ్ ఎండీతో మాట్లాడి వెంటనే పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ధాన్యం, శనగలు, మొక్కజొన్నలు, ఇతర అన్ని పంటలను వెంటనే కొనుగోలు చేయకుంటే, ఎక్కడికక్కడ రోడ్లెక్కి రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని రేవంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎద్దేడ్చిన ఎవుసం... రైతేడ్చిన రాజ్యం బాగుపడవని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు.

## ఏపీలో గునపం- గొడ్డలి రాజకీయాలు

విజయవాడ

వైసీపీ రాజకీయ వ్యూహాలు ఏంటో కానీ స్పందించాల్సిన వాటి మీద చాలా లేటుగా రియాక్ట్ అవుతారని అంటారు. అప్పటికే జరగాల్సినది జరిగిపోతుందని కూడా పార్టీలోనూ అంతర్మథనం చెందుతూ ఉంటారు. ప్రభుత్వంలో ఉన్నపుడు కానీ అంతకు ముందు విపక్షంలో ఉన్నపుడు కానీ ప్రత్యర్థులు చేసే ఘాటు విమర్శల మీద వెంటనే రియాక్ట్ కాకపోవడం వల్ల భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చిందని వైసీపీ నేతలు గుర్తు చేసుకుంటూ ఉంటారు. రాజకీయాల్లో టైం టైమింగ్ ఈ రెండూ చాలా ముఖ్యం. ఈ విషయంలో వైసీపీ ఎపుడూ వెనకబాటుతోనే ఉంటోంది అని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ వైసీపీని విమర్శించే విషయంలో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో సిద్ధంగా ఉంటుంది. అధికారంలో వైసీపీ ఉన్నప్పుడు అయిదేళ్ళూ జగన్ ని సైకో అంటూ వైసీపీని సైకో పార్టీ అని విపరీతంగా టీడీపీ ప్రచారం చేసింది. దానిని వైసీపీ సీరియస్ గా తీసుకోలేదు, ఫలితాలు వచ్చిన తరువాత ఏమి జరిగింది అన్నది బోధపడింది అని అంటున్నారు. ఇపుడు కొత్తగా గొడ్డలి పార్టీ అని వైసీపీకి పేరు పెట్టి టీడీపీ పెద్ద ఎత్తున జనంలోకి దానిని ప్రచారం చేస్తోంది. ఇది చాలా రోజులుగా జరుగుతోంది. అయితే వైసీపీ ఇపుడు ఆలస్యంగా మేలుకొంది. అందుకే వరసబెట్టి తమ పార్టీకి చెందిన మాజీ మంత్రుల చేత కౌంటర్లు ఇప్పిస్తోంది. ఇక మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధనరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ తమది గొడ్డలి పార్టీ అని ప్రచారం చేస్తున్న చంద్రబాబు మీద తీవ్ర విమర్శలు చేశారు. మామ పార్టీకి గునపం పెట్టి వెన్నుపోటు పొడిచింది బాబు కాదా అని ప్రశ్నించారు. ఆ మీదట ప్రతీ ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇవ్వడం వాటిని నెరవేర్చకుండా గునపంతో జనాలను వెన్నుపోటు పొడవడం కూడా బాబుకు అలవాటే అని ఆయన ఫైర్ అయ్యారు. మీ పార్టీ గునపం పార్టీ అందుకే గునపం గుర్తునే పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఆయన తరహాలో మరింత మంది మాజీ మంత్రులు నాయకులు కూడా టీడీపీ మీద విమర్శలు చేస్తున్నారు.ఈ తరహా విమర్శలు కానీ ప్రచారం కానీ న్యూట్రల్ సెక్షన్లలో తీవ్రమైన ప్రభావం చూపిస్తాయని అంటున్నారు విద్యావంతులు మేధావులు అలాగే చదువరులు ఉద్యోగస్తులు తటస్థులలో వీటి మీద చర్చ సాగుతూ ఉంటుంది. ఈ సెక్షన్లు ఎన్నికల సమయంలో కీలకంగా మారుతారు. మౌత్ పబ్లిసిటీ ద్వారా వీరి అభిప్రాయాలు మిగిలిన జనాలకు చేరి ఫలితం మీద పడుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. అందుకే టీడీపీ వైసీపీ విషయంలో ఎప్పటికపుడు కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. కానీ వైసీపీ మాత్రం ఇవేమీ పట్టినట్లుగా ఉండడం వల్ల ఇబ్బంది పడుతోంది అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. సరికొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం.. ఇపుడు గొడ్డలి అంటే వైసీపీ గుర్తుకు వచ్చేలా ఉధృతమైన ప్రచారం సాగిన నేపథ్యంలో వైసీపీ గునపం అని వెన్నుపోటు అని టీడీపీ మీద కౌంటర్లు వేస్తోంది. మరి ఇవి జనంలోకి ఏ మేరకు వెళ్తాయి ఒక వేళ వెళ్తే ఈ రెండింటి మీద జనాలలో చర్చ జరిగి వారు ఏ వైపు మొగ్గు చూపిస్తారు అన్నది చూడాల్సి ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గొడ్డలి పార్టీ అని అంటూంటే వైసీపీకి ఎక్కడో గట్టిగా గుచ్చుకుంటోంది అని అంటున్నారు. మరి వైసీపీ సున్నితత్వం మీదనే టీడీపీ దెబ్బ కొడుతూ రాజకీయ రచ్చకు తెర తీస్తోందా అన్నదే అసలైన చర్చ.

## తెలంగాణలో సీఎంఆర్ఎఫ్ ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

దరఖాస్తులు నేరుగా రెవెన్యూ విభాగానికి చేరేలా ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసింది. ఈ మార్పుల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నారు. దరఖాస్తుల్లో చిన్నపాటి తప్పిదాలే సహాయం అందడంలో తీవ్ర జాప్యానికి కారణమవుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా ఆధార్, మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతా, ఆదాయ ధృవీకరణ పత్రాల్లో పొరపాట్లు ఉంటే దరఖాస్తులు పెండింగ్‌లో పడుతున్నాయి. కాబట్టి వివరాలన్నీ ఖచ్చితంగా ఇవ్వాలని సూచించింది. ఇక సీఎంఆర్ఎఫ్ కింద రెండు మార్గాల్లో సహాయం అందుతోంది. ప్రభుత్వ గుర్తింపు పొందిన కొన్ని ఆసుపత్రుల్లో ముందస్తు చెల్లింపులు లేకుండా ఉచితంగా చికిత్స పొందేందుకు ఎల్ఓసీ (అనుమతి పత్రం) ఇస్తున్నారు. ఇప్పటికే సొంత డబ్బుతో చికిత్స చేయించుకున్న వారు రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు, సంప్రదించాల్సిన నంబర్లు:**

సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకునే వారు ఆధార్, రేషన్ కార్డు, ఆసుపత్రి బిల్లులు, డిశ్చార్జ్ సమ్మరీ, బ్యాంకు పాస్‌బుక్, ఆదాయ ధృవీకరణ పత్రం, స్థానిక ప్రజాప్రతినిధి సిఫార్సు లేఖ తదితర పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకానికి సంబంధించి సహాయం కోసం లేదా మరింత సమాచారం కోసం 040-23455662, 7995733002 నంబర్లను సంప్రదించవచ్చు.

## కోర్టు ఆదేశాల మేరకే ఫాతిమా కాలేజీపై చర్యలు

హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్):

ఫాతిమా కాలేజీ వ్యవహారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు పరిధిలో ఉందని, కోర్టు ఆదేశాల ప్రకారమే తాము తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదానికి సంబంధించి పూర్తి వివరాలను పరిశీలిస్తే, ప్రధానంగా కాలేజీ నిర్మాణం జరిగిన స్థలంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం హైకోర్టు ఈ బాధ్యతను నీటిపారుదల, రెవెన్యూ విభాగాలకు అప్పగించింది. ఈ రెండు శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో ప్రధానంగా తేలాల్సింది ఏమిటంటే.. సదరు నిర్మాణాలు ఎఫ్.టి.ఎల్ పరిధిలోకి వస్తాయా లేదా అనేది. దీనితో పాటు, కాలేజీ యాజమాన్యం ఎన్ని అనుమతులు తీసుకుంది, ఆ అనుమతులు నిబంధనల ప్రకారం ఉన్నాయా అనే విషయాలను కూడా అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. సర్వే పూర్తయిన తర్వాత ఆ నివేదికను హైకోర్టుకు సమర్పిస్తారు. కోర్టు ఆ నివేదికను పరిశీలించి, తదుపరి చర్యల కోసం హెచ్.ఎమ్.డి.ఏకు బదిలీ చేసే అవకాశం ఉంది. ఈ మొత్తం ప్రక్రియలో హైకోర్టు ఇచ్చే తీర్పు, రెవెన్యూ , ఇరిగేషన్ శాఖలు ఇచ్చే సర్వే రిపోర్టులే అత్యంత కీలకం. కమిషనర్ రంగనాథ్ చెబుతున్న దాని ప్రకారం, ఈ నివేదికలు అందిన తర్వాతే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై హైడ్రా తుది నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుతానికి సర్వే నివేదిక కోసం అందరూ వేచి చూస్తున్నారు.

## తెలంగాణలో భూ రిజిస్ట్రేషన్లకు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి

పడిగాపులు కాస్తున్నారు. దూరప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ల కోసం వ్యయప్రయాసలకోర్చి వచ్చిన కొనుగోలుదారులు, అమ్మకందారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మ్యూటేషన్లు (భూముల బదలాయింపు), స్లాట్ బుకింగ్స్, ఈసీ డౌన్‌లోడ్ వంటి కీలక సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఉదయం నుంచి ఒక్క రిజిస్ట్రేషన్ కూడా ముందుకు సాగకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి సైతం గండిపడింది. తమ పనుల కోసం పెట్టుకున్న సెలవులు వృథా అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్లపై ఒక్కసారిగా ఒత్తిడి పెరగడం వల్ల లేదా సాంకేతిక సమస్యల వల్ల ఈ అంతరాయం ఏర్పడి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. సాంకేతిక బృందం సమస్యను పరిష్కరించే పనిలో ఉందని, సేవలు త్వరలోనే పునరుద్ధరించబడతాయని రెవెన్యూ శాఖ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, పదేపదే ఇలా సర్వర్ సమస్యలు తలెత్తుతుండటంపై రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోర్టల్ సామర్థ్యాన్ని శాశ్వత ప్రాతిపదికన మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నారు.


## జై శ్రీరాం అంటే పైసలు రాలుతాయా..?

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఉన్నా ఏమీ మాట్లాడరని, తెలంగాణకు రావాల్సిన నిధులను కేంద్రం నుంచి రప్పించే కనీస ప్రయత్నం కూడా చేయరని మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి తీవ్ర అన్యాయం జరుగుతున్నా ఇక్కడి బీజేపీ నేతలు నోరుమూసుకుని మౌనంగా కూర్చుంటున్నారని కొండా సురేఖ విమర్శించారు. గోదావరి పుష్కరాల కోసం పక్కనే ఉన్న ఏపీకి కేంద్రం కోట్లాది రూపాయలు విడుదల చేస్తే, తెలంగాణకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆమె గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి పుష్కరాల కోసం ఏకంగా రూ. 4200 కోట్లు కేటాయించారని, అందులో నుంచి ఇప్పటికే రూ. 1400 కోట్లు విడుదల చేశారని మంత్రి తెలిపారు. భద్రాచలం, వేములవాడ, బాసర వంటి ప్రముఖ నాలుగు ఆలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయిస్తోందని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో బీఆర్ఎస్ పార్టీపై కూడా మంత్రి కొండా సురేఖ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ కళ్లు ఉండి చూడలేని, చెవులు ఉండి వినలేని పార్టీ అని దుయ్యబట్టారు. రైతుల కోసం నిరంతరం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న వారు రైతులకు ఏం చేశారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గతంలో రైతులకు వ్యతిరేకంగా కేంద్రం మూడు నల్ల చట్టాలను తీసుకువస్తే, వాటికి బీఆర్ఎస్ మద్దతు పలికిన విషయాన్ని గుర్తుచేశారు. పదేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమం అందించే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తుంటే.. రాష్ట్రంలో ఒక రైతు ప్రభుత్వం ఉండటాన్ని బీఆర్ఎస్ నేతలు ఏమాత్రం ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

## బెంగాల్ సీఎం ఎవరు?

-మొదటిపేజీ తరువాయి



వస్తున్నాయి. అయితే ముఖ్యమంత్రి ఎంపిక బాధ్యతను కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అప్పగించారు. అమిత్ షాను పరిశీలకుడిగా బీజేపీ నియమించింది. దీంతో అమిత్ షా కోల్‌కతాకు వెళ్లబోతున్నారు. అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి రేసులో సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన్నే సీఎంగా ఎంపిక చేయొచ్చని వార్తలు వస్తున్నాయి. అలాగే పలువురు మహిళల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహిళా సెంటిమెంట్ పాటిస్తారా? లేదంటే సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తారా? అన్నది సస్పెన్స్‌గా ఉంది. ఇదిలా ఉంటే కోల్‌కతాలో బీజేపీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి షమిక్ భట్టాచార్య, సుకాంత మజుందార్ హాజరయ్యారు

# సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు



బంగాల్ ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ప్రజా తీర్పు వల్ల ఓడిపోలేదని, కుట్రతో పరాజయం పాలైనట్లు పేర్కొన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తేలేదని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత తనకు సంఘీభావం తెలిపేందుకు కాంగ్రెస్? అధినేత్రి సోనియా, అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారని చెప్పారు. ఇకపై తాను ఇండియా కూటమిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. "బంగాల్ సీఎం పదవికి రాజీనామా చేయను. లోక్‌భవన్‌కు వెళ్లను. గవర్నర్‌కు రాజీనామా ఇవ్వను. ఎందుకంటే, లెక్కింపు ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయి. దాదాపు 100 స్థానాల్లో ప్రజా తీర్పును దోచుకున్నారు. పార్టీ మనోధైర్యాన్ని దెబ్బతీయ డానికి ఉద్దేశపూర్వకంగా కౌంటింగ్?ను నెమ్మదింపజేశారు. ఇకపై అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం. ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరించింది. కేంద్రం నియంత్రణలో ఈసీ పనిచేసింది."

**'బంగాల్‌లో బీజేపీతో కాకుండా ఈసీతో పోరాడాం'**

అయితే, ఈ ఎన్నికల్లో టీఎంసీ పోటీ బీజేపీకి వ్యతిరేకంగా కాదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగానేనని మమత ఆరోపించారు. ఇకపై ఈసీపై ఎలా పోరాడాలో పార్టీలో చర్చించి, ముందుకెళ్తామని చెప్పారు. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పౌరుల ప్రజాస్వామ్య హక్కులను, ఈవీఎంలను లూటీ చేయడానికి సీఈసీ విలన్‌గా మారారని మమత ఆరోపించారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో 80–90 శాతం ఛార్జింగ్ ఎలా ఉంటుంది? ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మట్నదటి రౌండ్ కౌంటింగ్ పూర్తయ్యాక బీజేపీకి 195–200 సీట్లు రాబోతున్నాయని ఎలా చెప్పారన్నారు. అదేవిధంగా, కౌంటింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న గందరగోళాన్ని కూడా మమత వివరించారు. ఐదు రౌండ్లు మిగిలి ఉండగా తాను 30,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నప్పుడు, బీజేపీ అభ్యర్థులు 200 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది, 200 మంది బయటి గూండాలతో ప్రాంగణంలోకి ప్రవేశించారని ఆమె పేర్కొన్నారు. వెంటనే బీజేపీ నాయకులు కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లి కౌంటింగ్ ఏజెంట్లను కొట్టడం ప్రారంభించారని ఆమె చెప్పారు. తాను కొన్ని నిమిషాలు కౌంటింగ్ కేంద్రంలో ఉన్నానని, ఆ సమయంలో కడుపు, వెనక భాగంలో కొట్టారని ఆరోపించారు. అంతేకాదు, తన పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. అయితే, ఆ సమయంలో సీసీటీవీని ఆఫ్ చేశారని తెలిపారు. మరోవైపు, ఎన్నికల సమయంలో బంగాల్ పోలీసులు అచేతనంగా ఉండిపోయారని ఆమె వ్యాఖ్యానిం చారు. కేంద్రబలగాలు కూడా ఈసీతో కుమ్మక్కై కౌంటింగ్ కేంద్రాల్లో తమ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. మహిళనైన తనతోనే అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల అనంతరం, తమ పార్టీ కార్యాలయాలపైనా దాడులు చేస్తున్నారని మమత తెలిపారు. అయితే, హింసతో ప్రభావితమైన ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితిని అంచనా వేయడానికి 10 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామని మమత పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 206 స్థానాలు గెలుచుకుని, రాష్ట్రంలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. అంతేకాదు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుచుకున్న 77 స్థానాల సంఖ్యను ఆ పార్టీ అధిగమించింది. మరోవైపు, గత అసెంబ్లీ ఎన్నికల్లో 212 సీట్లు గెలుచుకుని ఘనవిజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్, ఈసారి 80 సీట్లతో వెనుకబడి రెండో స్థానానికి పరిమితమైంది.

# బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా

బంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించటంతో శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టిసారించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగాల్?లో ఎన్నికల్లో హ్యాట్రిక్? సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో కేంద్ర పరిశీలకులను నియమించింది. ఈ సందర్భంగా బంగాల్ పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సహపరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీని నియమించింది. బంగాల్ ముఖ్యమంత్రి అంశంపై పరిశీలకులు తొలుత ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. అనంతరం శాసనసభాపక్షనేతను ఎన్నుకోనున్నారు. అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా, సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీని నియమిస్తూ బీజేపీ ప్రకటన విడుదలు చేసింది. అసోంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చరిత్ర సృష్టించింది. దీంతో మరోసారి హిమంతబిశ్వశర్మ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశం ఉంది. మరోవైపు, పుదుచ్చేరి పరిశీలకుడిగా కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయను నియమించింది. మరోవైపు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కనీవినీ ఎరుగని రీతిలో విజయ దుందుభి మోగించింది. దీంతో చాలా చోట్ల సంబరాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం బంగాల్? రాష్ట్ర సచివాలయం నబన్నాలో ప్రభుత్వ ఉద్యోగులు సంబరాలు చేసుకున్నారు. రాజకీయ మార్పు పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాషాయ జెండాలను ఊపుతూ నినాదాలు చేశారు. హౌరాలోని బహుళ అంతస్తుల భవనంలో 'జై శ్రీరామ్', 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. నబన్నా లోపల తాము ఇంతకు ముందు ఇలాంటి దృశ్యాలు చూడలేదని, ఉద్యోగుల బృందం అకస్మాత్తుగా నినాదాలు చేయడం ప్రారంభించారని ఓ అధికారి పేర్కొన్నారు. అయితే, పరిస్థితి ప్రశాంతంగా ఉందని ఆయన తెలిపారు. వారి నినాదాల వల్ల ఎలాంటి ఘర్షణ గానీ, పనిలో అంతరాయం గానీ కలగలేదని చెప్పారు. అయితే, అకస్మాత్తుగా వారు చేసిన ఆ నినాదాలు చాలా మందిని ఆశ్చర్యపరిచాయని అన్నారు.



**'గత 15 ఏళ్ల దుష్పరిపాలన నుంచి విముక్తి లభించింది'**

"ఈ రోజు మేం చాలా సంతోషంగా ఉన్నాం. మేం మార్పు కోసమే ఓటు వేశాం. చివరికి అది సాధ్యమైంది. ఈ రోజు మేం ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా మాట్లాడగలుగు తున్నాం. మొత్తానికి గత 15 ఏళ్ల దుష్పరిపాలన నుంచి విముక్తి లభించింది. మేం కష్టాలను ఎదుర్కొన్నప్పుడు కూడా మాట్లాడలేకపోయాం. ఈ రోజు ఆ భయాలు పూర్తిగా తొలగిపోయాయి" అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు, బంగాల్?లో నూతనంగా కొలువుదీరే ప్రభుత్వంపై ఆ రాష్ట్ర ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. కొత్త ప్రభుత్వం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను, ముఖ్యంగా కరువు భత్యం (డీఏ)కు సంబంధించిన బకాయిలను పరిష్కరిస్తుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఎన్నికల ప్రచార సమయంలో, బంగాల్‌లో అధికారంలోకి వస్తే బీజేపీ 7వ వేతన సంఘాన్ని అమలు చేస్తుందని, 45 రోజుల్లోగా డీఏ బకాయిలను చెల్లిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగుల ఆశలు చిగురించాయి. ఇదిలా ఉండగా, బంగాల్? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ భారతావని దృష్టిని ఆకర్షించాయి. సోమవారం కౌంటింగ్? రోజు బీజేపీ, టీఎంసీ మధ్య పోరు హోరాహోరీగా కొనసాగింది. చివరికి మమత కంచుకోటను బద్దలు చేస్తూ బీజేపీ భారీ విజయాన్ని సాధించింది. బంగాల్?లోని 293 స్థానాల్లో 207 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. తృణమూల్? కాంగ్రెస్?(టీఎంసీ) 80 స్థానాలను సొంతం చేసుకుంది. దీంతో టీఎంసీ 15 ఏళ్ల నిరంతర పాలనకు బీజేపీ ఓ ముగింపు పలికింది.

## ఒకే కుటుంబం- 3పార్టీల నుంచి ముగ్గురు పోటీ చేసి ఎమ్మెల్యేలుగా విజయం

# లాటరీ కింగ్‌కు తగిలిన పొలిటికల్ లాటరీ!

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్‌కు పొలిటికల్ లాటరీ తగిలింది. ఆయన కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మూడు వేర్వేరు ప్రధాన రాజకీయ పార్టీల తరపున పోటీ చేసి గెలిచారు. శాంటియాగో మార్టిన్ భార్య లీమారోస్ మార్టిన్ తమిళనాడులోని లాల్‌గుడి స్థానం నుంచి అన్నాడీఎంకే తరపున పోటీ చేసి విజయఢంకా మోగించారు. ఇక శాంటియాగో మార్టిన్ కుమారుడు జోస్ ఛార్లెస్ మార్టిన్ పుదుచ్చేరిలోని కామరాజ్ నగర్ స్థానంలో సొంత పార్టీ లత్చీయ జననాయగ కచ్చి (ఎల్‌జేకే) తరపున నెగ్గారు. మరోవైపు శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున తమిళనాడులోని హీరో విజయ్‌కు చెందిన టీవీకే తరపున విక్కి విక్కం స్థానంలో గెలుపొందారు. పార్టీ ఏదైనా సరే గెలుపు మాత్రం లాటరీ కింగ్ కుటుంబానికే లభించింది. గతంలో ఎన్నికల బాండ్ల ద్వారా ప్రధాన రాజకీయపార్టీలకు భారీ విరాళాలిచ్చిన శాంటియాగో మార్టిన్, ఇప్పుడు నేరుగా తన కుటుంబీకుల ద్వారా రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు రెడీ అయ్యారు.

**జోస్ ఛార్లెస్ మార్టిన్ : సొంత పార్టీతో విజయఢంకా**

శాంటియాగో మార్టిన్ కుమారుడు జోస్ ఛార్లెస్ మార్టిన్ గురించే మనం తొలుత చెప్పుకోవాలి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఈయన ఆస్తుల విలువ రూ.600 కోట్లకు పైమాటే. లాటరీ వ్యాపారం చేసే మార్టిన్ గ్రూపునకు మేనేజింగ్ డైరెక్టర్‌గా జోస్ ఛార్లెస్ వ్యవహరిస్తున్నారు. ఆయన 2015లో ఢిల్లీలో అప్పటి బీజేపీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ సమక్షంలో అధికారికంగా పార్టీలో చేరారు. జోస్ ఛార్లెస్ మార్టిన్ బీజేపీలో సుమారు 9 సంవత్సరాల పాటు (2015 నుంచి 2024 వరకు) పనిచేశారు. పుదుచ్చేరిలోని బీజేపీ నాయకత్వంతో వచ్చిన విభేదాల కారణంగా 2024లో పార్టీకి దూరమయ్యారు. వాస్తవానికి ఈయన కుటుంబం తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందింది. అయితే తన రాజకీయాల కోసం పుదుచ్చేరిని జోస్ ఛార్లెస్ ఎంచుకున్నారు. ఈనేపథ్యంలో ఈసారి పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన 2025 డిసెంబరులోనే లత్చీయ జననాయగ కచ్చి (ఎల్‌జేకే) పార్టీని ఏర్పాటు చేశారు. ఆ వెంటనే బీజేపీ, ఏఐఎన్ఆర్‌సీ పార్టీలతో కూడిన ఎన్‌డీఏ కూటమిలో జోస్ ఛార్లెస్ చేరారు. దీంతో ఆయనకు కీలకమైన కామరాజ్ నగర్ అసెంబ్లీ సీటును కేటాయించారు. ఈయన తన సమీప ప్రత్యర్థులైన కాంగ్రెస్ అభ్యర్థి పీకే దేవదాస్, టీవీకే అభ్యర్థి సుమన్‌లపై 10,000కుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.



**రాజకీయాలను ప్రభావితం చేసే ఆలోచనే లేదు : జోస్ ఛార్లెస్ మార్టిన్**

"నేను తమిళనాడు నుంచి పుదుచ్చేరికి పూర్తిగా షిఫ్ట్ అయ్యాను. ఇక నన్ను బయటి వ్యక్తి అనడం సరికాదు. పుదుచ్చేరిని సింగపూర్, హాంకాంగ్‌లా డెవలప్ చేయాలని నేను అనుకుంటున్నాను. ఇక్కడి ప్రజల జీవితాలను మార్చాలని భావిస్తున్నాను. పుదుచ్చేరి ప్రజలు నా మాటలను విశ్వసిస్తున్నారు. అంతే తప్ప తమిళనాడు, పుదుచ్చేరిలలో రాజకీయాలను ప్రభావితం చేయాలనే ఆలోచన మా కుటుంబానికి లేనే లేదు. కేవలం నాకు సీటు కేటాయింపులో జాప్యం చేసినందుకే బీజేపీని వీడాను. నేను బీజేపీని వీడినా, ఇంకా ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్‌ను, మేకిన్ ఇండియా ప్రోగ్రాంను ఆరాధిస్తూనే ఉన్నాను" అని ఇటీవలె ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోస్ ఛార్లెస్ మార్టిన్ వ్యాఖ్యానించారు.

**లాల్‌గుడిలో లీమారోస్ మార్టిన్ గెలుపు**

లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ భార్య లీమారోస్ మార్టిన్ తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లా లాల్‌గుడి స్థానంలో అన్నా డీఎంకే తరపున గెలిచారు. సమీప ప్రత్యర్థి టీవీకేకు చెందిన కృపా కృష్ణన్‌పై 2,739 ఓట్ల తేడాతో ఆమె నెగ్గారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం లీమారోస్ ఆస్తుల విలువ రూ.1,049 కోట్లు. లాల్‌గుడి స్థానంలో అన్నా డీఎంకే గెలవడం గత 2 దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి. గతంలో ఈ సీటు డీఎంకే కంచుకోటగా ఉండేది. 2006, 2011, 2016, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో లాల్‌గుడి సీటు డీఎంకేకే దక్కింది. ఈ ఎన్నికల్లో డీఎంకే అభ్యర్థి టి పరివల్లల్ 5,230 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**రెండు నెలల క్రితమే అన్నాడీఎంకేలోకి**

లీమారోస్ మార్టిన్ తొలుత ఇండియా జననాయక కచ్చి పార్టీలో 14 సంవత్సరాల పాటు (2012 నుంచి 2026 వరకు) పనిచేశారు. ఆ పార్టీలో ఆమె డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, ఆ తర్వాత జాయింట్ జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలను నిర్వర్తించారు. అయితే పార్టీ నాయకత్వం నుంచి సరైన గుర్తింపు లభించడం లేదని పేర్కొంటూ, 2026 ఫిబ్రవరి 10న ఆమె ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది రోజులకే 2026 ఫిబ్రవరి 17న అన్నా డీఎంకేలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆ పార్టీ మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.

**లాటరీ కింగ్ అల్లుడి విజయం**

లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున కూడా తమిళనాడులో విజయఢంకా మోగించారు. ఆయన విక్కివక్కం స్థానంలో హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. సమీప ప్రత్యర్థి డీఎంకేకు చెందిన కార్తీక్ మోహన్‌పై 17,302 ఓట్ల తేడాతో ఆధవ్ అర్జున విజయం సాధించారు. ఇక మూడో స్థానంలో నిలిచిన అన్నా డీఎంకే అభ్యర్థి విజయ కుమార్ కంటే 47,107 ఓట్లను ఎక్కువగా పొందారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో విక్కివక్కం స్థానంలో డీఎంకేనే గెలిచింది.

**టీవీకేలో నంబర్ 2 నేతగా గుర్తింపు**

శాంటియాగో మార్టిన్ కుమార్తె డైసీ మార్టిన్‌ను ఆధవ్ అర్జున పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం హీరో విజయ్‌కు చెందిన టీవీకే పార్టీలో ప్రధాన కార్యదర్శిగా (ఎన్నికల ప్రచార నిర్వహణ విభాగం) ఆయన వ్యవహరిస్తున్నారు. అంటే విజయ్ తరపున ఎన్నికల ప్రచార వ్యవహారాలన్నీ ఆధవ్ అర్జున పర్యవేక్షించారు. టీవీకేలో నంబర్ 2గా ఈయనకు పేరు వచ్చింది. దీన్నిబట్టి పార్టీ నిర్ణయాలను ప్రభావితం చేయగలిగే కీలక నేతగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతోంది. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆధవ్ అర్జున ఆస్తుల విలువ రూ.534.90 కోట్లు.

## 7న విజయ్ ప్రమాణస్వీకారం?

తమిళనాడు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలే తమ తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలకు విజయ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని తెలిపారు. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి తమిళనాడు ప్రగతిపైనే దృష్టి సారిస్తామని ఆయన ఉద్ఘాటించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్ర సహకారం కావాలని విజయ్ కోరారు. మరోవైపు, రాహుల్ శుభాకాంక్షలపై స్పందించిన విజయ్, తమిళనాడు అస్తిత్వం, సంస్కృతి పరిరక్షణకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా, గురువారం తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చెన్నై నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే, బుధవారం గవర్నర్‌ను కలవనున్నట్లు టీవీకే అధ్యక్షుడు విజయ్ తెలిపారు.

## 'పాక్‌పై భారత్‌దే సంపూర్ణ ఆధిపత్యం



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలే టార్గెట్‌గా భారత్ చేసిన దాడులపై ఆస్ట్రియన్ వైమానిక యుద్ధ విశ్లేషకుడు, చరిత్రకారుడు టామ్ కూపర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌పై భారత్ దాడులను స్పష్టమైన సైనిక విజయంగా అభివర్ణించారు. పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణల్లో భారత్‌కు ఉన్న నిర్ణయాత్మక ఆధిక్యాన్ని ఈ సందర్భంగా హైలైట్ చేశారు. భారత్ సైనికపరంగా పాక్‌ను మించిపోవడమే కాకుండా తన ప్రణాళికాబద్ధమైన, కచ్చితమైన ప్రతిస్పందన ద్వారా ఒక బలమైన వ్యూహాత్మక సందేశాన్ని కూడా దాయాది దేశానికి ఇచ్చిందని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో టామ్ కూపర్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్‌లోని ప్రధాన ఉగ్రవాద శిబిరాలపై భారత్ అత్యంత విజయవంతమైన ప్రతీకార దాడులు నిర్వహించింది. అంతేకాకుండా భారత్ చేరుకోలేదని భావించిన అసాధ్యమైన లక్ష్యాలను కూడా ఛేదించింది. దీంతో పాక్ తీవ్రంగా నష్టపోయింది. అందుకే పాకిస్థాన్ రక్షణాత్మక ధోరణిలోకి వెళ్లిపోయింది. భారతదేశ కార్యాచరణ సామర్థ్యం దాని వ్యూహాత్మక విధానంలో ఒక ముఖ్యమైన మార్పును సూచిస్తుంది. పాకిస్థాన్‌లోని దేనిపైనైనా దాడి చేయగలమని, తమను ఆపలేరని పాక్‌కు భారత్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. భారత్ చేపట్టిన దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలని పాక్ ప్రయత్నించింది. భారత వైమానిక, సైనిక స్థావరాలు, పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉద్రిక్తతను పెంచడానికి ప్రయత్నించింది. భారత వైమానిక రక్షణ వ్యవస్థలు అనుకున్న విధంగానే కచ్చితంగా పనిచేశాయి. పాక్ నుంచి దూసుకొస్తున్న రాకెట్లు, క్షిపణులు, యూఏవీలు వంటి 95–98 శాతానికి పైగా క్షిపణులను అవి అడ్డుకుని ధ్వంసం చేశాయి. పాక్ ప్రతీకార చర్యలు దాదాపు పూర్తిగా విఫలమయ్యాయి" అని టామ్ కూపర్ పేర్కొన్నారు.

## టీఎంసీ ఓటమిపై సంబరాలా?




బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఓటమిపై కాంగ్రెస్ పార్టీలోని కొందరు సభ్యులు మురిసిపోతుండడంపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోం, బంగాల్‌లలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజలు చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి, దేశం కోసం బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పోరాడాలని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. "కాంగ్రెస్‌లోని కొందరు, ఇతరులు కొందరు బంగాల్‌లో టీఎంసీ ఓటమిని చూసి సంబరపడి పోతున్నారు. వారు ఒక విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అసోం, బంగాల్ ప్రజల తీర్పును దొంగిలించడం అనేది భారత ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగు. స్వల్ప రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టండి. ఇది ఒక పార్టీకి లేదా మరొక పార్టీకి సంబంధించిన విషయం కాదు. ఇది భారతదేశానికి సంబంధించిన విషయం."

**మమతతో ఏకీభవిస్తున్నా!**

బంగాల్‌లో బీజేపీ 100 కంటే ఎక్కువ సీట్లను లూటీ చేసిందని ఆ రాష్ట్ర మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ బీజేపీ కమిషన్‌గా మారిపోయిందని ఆరోపించారు. బంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని అనైతికతం, చట్టవిరుద్ధం అని పేర్కొన్నారు. మమతా బెనర్జీ చేసిన ఈ వ్యాఖ్యలతో రాహుల్ గాంధీ పూర్తిగా ఏకీభవించారు. "ఎన్నికల కమిషన్ మద్దతులో బీజేపీ అసోం, బంగాల్ ఎన్నికలను చోరీ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మేము మమతా బెనర్జీతో ఏకీభవిస్తున్నాం. బంగాల్‌లో 100 కంటే ఎక్కువ సీట్లు చోరీ అయ్యాయి" అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

**మమతా బెనర్జీ ఏమన్నారుంటే?**

"బీజేపీ 100 కంటే ఎక్కువ సీట్లను లూటీ చేసింది. ఎన్నికల కమిషన్ అనేదికి బీజేపీకి కొమ్ముకాసే కమిషన్‌గా మారింది. నేను సీఓకు, మనోజ్ అగర్వాల్?కు ఫిర్యాదు చేసినా వారు ఏమీ చేయడం లేదు. దీనిని మీరు విజయమని భావిస్తున్నారా? ఇది అనైతిక విజయం, ఇందులో నైతికత ఏమీ లేదు. కేంద్ర బలగాలు, ప్రధాని, కేంద్ర హోంమంత్రి అండతో ఎన్నికల కమిషన్ చేసినవన్నీ పూర్తిగా చట్టవిరుద్ధం. ఇది కేవలం లూటీ, లూటీ, లూటీ మాత్రమే. అయినా సరే మేము మళ్లీ పుంజుకుంటాం" అని మమతా బెనర్జీ అన్నారు. కాగా, 2025 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 206 స్థానాలను కైవసం చేసుకొని చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 77 స్థానాల్లో గెలుపొందిన ఆ పార్టీ, ఈసారి ఏకంగా బంగాల్?లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడం విశేషం. మరోవైపు గత ఎన్నికల్లో 212 స్థానాల్లో ఘనవిజయం సాధించిన టీఎంసీ, ఈసారి కేవలం 80 స్థానాలకే పరిమితమై రెండు స్థానానికి పడిపోయింది. కాంగ్రెస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితమైంది. గతమెంతో ఘనకీర్తి కలిగిన లెఫ్ట్ ఫ్రంట్ కూడా కేవలం 2 స్థానాలతో సరిపెట్టుకుంది. మరో ఇద్దరు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. దీనితో బంగాల్?లో బీజేపీకి తిరుగులేని విజయం దక్కింది. ఈ గెలుపుపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ వ్యవస్థాపకుడైన డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ కల ఇన్నేళ్లకు నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. బీజేపీ దృష్టిలో ఈ విజయం రాజకీయాలకు అతీతమైనదని, రాష్ట్రాన్ని సురక్షితంగా, సుభిక్షంగా ఉంచాలనే తమ వ్యవస్థాపకుడి ఆశయమని అన్నారు. అందుకే బంగాల్ ఉన్నతికి తమ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

తీన్మార్

# మారుతున్న రాజకీయ ముఖచిత్రం

ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే దేశమంతా ప్రధానంగా పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయా? అని ఆసక్తి చూపించింది . తీరా ఫలితాలు వచ్చాక తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ప్రచారంలో ఊగిపోవడాలు లేవు, గర్జనలూ లేవు. ఎన్నికల ముందు కుటుంబ వివాదాలను రాజకీయం చేసినా తమిళ నటుడు విజయ్ అవేమీ పట్టించుకోకుండా తనకు అవకాశమిస్తే ఏంచేస్తానో బలంగా చెప్పి ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలను గమనిస్తే కాంగ్రెస్ పార్టీకి, వామపక్షాలకు కాలం చెల్లిందని స్పష్టమైంది. కేరళలో వామపక్ష కూటమి ఓటమితో దేశ రాజకీయాల్లో వామపక్ష శకం ముగిసినట్టు అయింది. అక్కడో సీటు ఇక్కడో సీటు గెలిచినా వామపక్షాల శకం ముగిసినట్టే. జ్యోతిబసు కాలంలో ప్రధానమంత్రి పదవి చేపట్టే స్థాయికి చేరుకున్న వామపక్షాలు ఇప్పుడు దేశంలో ఒక్క రాష్ట్రంలో కూడా అధికారంలో లేవు. వచ్చే అవకాశాలూ లేవు. కాలం మారిందని గ్రహించలేక వామపక్షాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల తరబడి పాతుకుపోయిన కమ్యూనిస్టుల ను తృణమూల్ కాంగ్రెస్ మట్టికరిపిస్తే..ఈ పార్టీ మూడుసార్లు అధికారంలో ఉండటం వల్ల సహజంగా ఏర్పడే వ్యతిరేకతతో పాటు బీజేపీ హిందుత్వ ప్రభావం ఎన్నికల్లో చూపించింది. బెంగాల్‌లో పార్టీ క్లబ్‌లు ఉంటాయి. ఇల్లు కట్టాలన్నా, ఇంట్లో భార్యాభర్తల 'పంచాయితీ' అయినా ఈ క్లబ్‌లు జోక్యం చేసుకుంటాయి. స్థానికంగా వీరే ప్ర భుతం. కమ్యూనిస్టులు పోయి తృణమూల్ కాంగ్రెస్ వచ్చాక క్లబ్ మీద జెం డా మారింది తప్ప..మనుషులు, వారి దౌర్జన్యాల్లో మార్పు లేదని అక్కడి రాజకీయాల గురించి తెలిసినవారి మాట. తమిళనాడు, బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. కేరళలో కాంగ్రెస్ ఎనిమిది పార్టీల కూటమితో పోటీ చేసి విజయాన్ని దక్కించుకున్నది. ఇదేమీ కాంగ్రెస్ సొంత విజయం కాదు. వామపక్షాల దారిలో కాంగ్రెస్ సైతం కనుమరుగు కాబోతున్న పార్టీ అని ఐదు రాష్ట్రాల ఫలితాలు చాటిచెప్పాయి. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్.. ఇప్పుడు దేశంలో కాంగ్రెస్‌కు మిగిలినవి మూడు రాష్ట్రాలే. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ మూ డు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం వదులుకునే అవకాశాలే ఎక్కువ. తెలంగాణ, కర్ణాటకల్లో అధికారాన్ని కోల్పోవటానికి ఎంతో దూరం లేదు. తమిళనాడులో దాదాపు ప్రతి నటుడు రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారు. వారిలో అంత చిత్తశుద్ధి లేదు. సినీ దేవుడిగా పూజలందుకునే రజనీకాంత్ సైతం రాజకీయ పార్టీ నడుపలేక చేతులెత్తేశారు. సినిమా గ్లామర్‌ను క్యాష్ చేసుకోవాలనే అత్యాశ తప్ప ప్రజలకు ఏదో చేయాలని కాదు. తెలుగులో చిరంజీవి ఎలాగో.. తమిళనాడులో విజయ్‌కాంత్ అలా చిత్తశుద్ధి లేక పార్టీ పెట్టి సోదిలోకి లేకుండా పో యారు. రజనీకాంత్, కమల్‌హాసన్ లాంటి వారు సీరియస్ రాజకీయాలకు పనికిరారు. విజయ్ మాత్రం అలా కాకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా జనంలో నిలిచారు. కేవలం సినిమా గ్లామర్ వల్లనే ఆయన విజయం సా ధించారంటే విజయ్ కన్నా ఎక్కువ సినిమా గ్లామర్ ఉన్న రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్‌కాంత్ నిలువలేకపోయారు కదా? విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసి 50 ఏండ్ల వయసులో సినిమాలకు స్వస్తి పలికి పూర్తికాలం రాజకీయాల్లో ఉంటానని చేసిన ప్రకటనను ప్రజలు బలంగా నమ్మారు. 'నువ్వు లేకపోతే నేను' అని డీఎంకే, ఏఐఏడీఎంకే అధికారాన్ని చెరి ఐదేండ్లు పంచుకుంటూ వచ్చాయి. వారి గుత్తాధిపత్యానికి విజయ్ గండికొట్టారు. ఇప్పుడు విజయ్ ఎవరి మద్దతు తీసుకుంటే ఆ పార్టీ ముద్ర పడుతుంది. 'సచివాలయంలో లంకెబిందెలు ఉన్నాయనుకొని హామీలు ఇచ్చాం.. బిందెలు లేవు' అనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తరహాలో విజయ్ తప్పించుకోలేరు. విజయ్ వయసు 52 ఏండ్లు. ఎన్టీఆర్, చిరంజీవిలా హీరోగా వయసు అయిపోయిన తరువాత ఆయన పార్టీ పెట్టలేదు. హీరోగా కనీసం ఇంకో దశాబ్దం అవకాశం ఉండగానే సినిమారంగాన్ని వదిలి ప్రజాసేవకు వస్తున్నట్టు ప్రకటించారు. తమిళనాడు ప్రజలు ఆయన నిర్ణయాన్ని విశ్వసించారు, అందుకే విజయం చేకూర్చారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒకచోట విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట ఘటనతోపాటు భార్యతో విడాకులు, సినీనటి త్రిషతో అనుబంధాన్ని ప్రత్యర్థులు రాజకీయానికి వాడుకున్నా ప్రజలు మాత్రం వీటిని పట్టించుకోకుండా ప్రత్యామ్నాయం విజయ్ పార్టీనే అని నమ్మారు. సినిమా గ్లామర్, క్రైస్తవ సం ఘాల కృషి అని చెప్పటం ద్వారా విజయ్ విజయాన్ని చిన్నచూపు చూసినట్టవుతుంది. తమిళనాడు ఫలితాలు రాగానే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ ప్రభావం అంటూ కొందరు జో స్యాలు చెప్పడం మొదలుపెట్టారు. తమిళం లో సూపర్ హిట్ అయిన విజయ్ సినిమాలు కొన్నింటిని తెలుగులో పవన్‌తో తీశారు. ఇద్దరి మధ్య అంతే పోలిక తప్ప మరే పోలిక లేదు. కొన్ని రోజులు చేగువేరా పేరు పవన్ జపించారు. తరువాత సనాతన ధర్మం అని ఊగిపోయారు. మాయావతిని ప్రధాని చేయటమే జీవిత ధ్యేయమని ఆమె కాళ్లు మొక్కా రు. ఆ తరువాత నరేంద్ర మోదీ జపం మొదలెట్టారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సిని మా డైలాగులు తప్ప సీరియస్‌నెస్ లేదు. చం ద్రబాబును గెలిపించడానికి అభిమానులు, ఆయన సామాజికవర్గం ఓట్లు మళ్లించటం వరకు పవన్ రాజకీయం ఉపయోగపడింది.

# ఓటర్లు చాటుతున్నదేమిటి?



ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్వోత్కర్షలతో, ప్రచారార్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం నేర్పారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదలు బెంగాల్‌లో బీజేపీ అప్రహతిహతంగా దూసుకెళ్లి, డబుల్ సెంచరీ ఖాయం చేసుకుంది. ఆ పార్టీకి 208 రాగా, టీఎంసీ 79 దగ్గర ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో మూడు దఫాలు విజయకేతనం ఎగరేసి అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సొంత నియోజకవర్గం భవానీ పూర్‌లో గెలుపోటముల మధ్య ఊగిసలాడుతూ ఉత్కంఠ రేపారు. మెజారిటీ క్రమేపీ కోల్పోతూ చివరకు ఓడారు. అటు తమిళనాడులో వరసగా రెండుసార్లు అధికార పీఠం కైవసం చేసుకున్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా తమిళ హీరో విజయ్ కొత్తగా స్థాపించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ప్రభంజనం ముందు నిలబడ లేకపోయారు. బెంగాల్‌లో మమత మాదిరే ఓటమిపాలయ్యారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి గెలుపు ఉన్నంతలో ఊరట. కేరళలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సొమ్ముచేసుకోగలిగింది. అస్సాం లో బీజేపీ, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి విజేతలుగా నిలిచా యి. అయితే కర్ణాటక మినహా దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ పాగావేయని బీజేపీని కేరళ, తమినాడు మళ్లీ నిరాశ పరిచా యని చెప్పాలి. తృణమూల్ పాలన అధ్వాన్నంగా ఉన్నదని సంకేతాలు వస్తూనే ఉన్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... అంతకుమించి అవినీతి, దౌర్జన్యం కట్టుదాటాయి. జనంనుంచి వసూలు చేసిన లంచాల సొమ్ము తక్షణమే వెనక్కి వ్వాలంటూ 2019లో మమత సొంత పార్టీ నేతలకు బహిరం గంగా అల్టిమేటం ఇవ్వటం పెను సంచలనం. ఆ పిలుపు ఫలించింది. జనం సైతం పార్టీలో అవినీతిపరులకూ, ఆమెకూ మధ్య విభజన రేఖ గీసుకున్నారు. కానీ ఆపై అవినీతిని ఆమె చూసీచూడనట్టు వదిలేశారు. దాని పర్యవసానమే ఈ ఫలితాలు. బెంగాల్‌లో ఎన్నికల సంఘం(ఈసీ) ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓవరాక్షన్ చేయపోయినా కొంత అటూ ఇటూగా ఇవే ఫలితాలొచ్చేవి. జాబితాలకు కోతలు పెట్టడం లేదా కొత్త పేర్లు చేర్చడం అనే రెండు ప్రక్రియల్లోనూ తనది అసమర్థతే నని ఈసీ నిరూపించుకుంది. ఏదో యుద్ధం జరుగుతున్నదన్న స్థాయిలో రెండున్నర లక్షలమంది భద్రతా బలగాలను దించటంవల్లా, 91 లక్షలమంది ఓట్ల తొలగింపు వల్లా దేశానికి అప్రతిష్ఠ మిగిలింది. కేరళలో యూడీఎఫ్ 100కు పైగా స్థానాలు తన ఖాతాలో వేసుకుంది. 44 యేళ్ల తర్వాత అధికారంలోవున్న పార్టీ తొలిసారి వరసగా రెండుసార్లు గెలిచిన రికార్డు దక్కించుకుని గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బహుశా పార్టీలో అసమ్మతి లేనట్టయితే, అవినీతి ఆరోపణలు రానట్టయితే ఈ రికార్డు కూడా బద్దలయ్యేది. కానీ రెబెల్స్ బెడదతో సీపీఎం ఆ అదృష్టాన్ని చేజార్చుకుంది. స్వతంత్రులుగా బరిలోకి దిగి యూడీఎఫ్ మద్దతుపొంది గెలిచిన ముగ్గురూ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తికి అద్దంపట్టారు. రెబెల్స్ లేవనెత్తిన అంశాలు ప్రభుత్వ పని తీరును ప్రశ్నార్థకం చేశాయి. 1957లో దేశంలోనే తొలిసారి వామపక్ష ప్రభుత్వం ఆవిర్భ వించటానికి దోహద పడిన రాష్ట్రమే దానికి చరమగీతం పాడటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో మరెక్కడా వామపక్షాలు అధికారంలో లేవు సరిగదా... అత్తెసరు స్థానాలతో అవి వెలవెలబోతు న్నాయి. వచ్చేసారైనా కేరళ మళ్లీ ఆదరిస్తుందా అన్నది ప్రశ్నార్థకం. అయితే ఎన్నికల్లో గెలుపు వేరు, పాలన వేరు. భావోద్వేగాల ఆసరా తోనో, ఆల్ ఫ్రీ వాగ్దానాలతోనో అధికారం దక్కించుకోవచ్చు. కానీ ప్రజల ఆకాంక్షలు తీర్చటం, సమర్థవంతమైన పాలన అందించటం ఆ గెలుపంత సులభం కాదు. ఈ సంగతిని కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి చేరువలో ఉన్న విజయ్ అయినా, బెంగాల్‌లో బీజేపీ అయినా తెలుసుకోవాలి. స్థానికంగా మమతకు దీటైన నాయకులు లేకపోయినా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల వ్యూహం, వారి ప్రచార హోరు పనికొచ్చాయి. ఈ గెలుపు నిరంతరం కావాలంటే స్థానికంగా నాయకత్వం ఎదగాలి. ఇచ్చిన హామీలు తీర్చాలి. విద్వేషపూరిత వాతావరణం అంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.

# ఎల్ నినో సూపర్ ఎల్ నినోగా ఎందుకు మారుతోందా...

ఈసారి ప్రకృతి తన వికృత రూపాన్ని ప్రదర్శించబోతోంది. 2026లో దేశం నిప్పుల కొలిమిలా మారుతోంది. రాబోయే రోజుల్లో ఆహార కొరత సామాన్యుడిని వేధించబోతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సూపర్ ఎల్ నినో కేవలం వాతావరణ మార్పు మాత్రమే కాదని దేశ ఆర్థిక వ్యవస్థను, సామాన్యుడి జీవనాన్ని అతలాకుతలం చేయగల శక్తి ఉంది. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సంభవించే ఒక అసాధారణ వాతావరణ పరిస్థితి. సాధారణంగా పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భాగాలలో నీటి ఉష్ణోగ్రతలు పెరగడాన్ని ఎల్ నినో అని పిలుస్తారు. సాధారణం పరిస్థితుల్లో భూమధ్యరేఖ వెంబడి వీచే ట్రేడ్ విండ్స్ వేడి నీటిని ఆసియా వైపు నెట్టివేస్తాయి. కానీ ఎల్ నినో సమయంలో ఈ పవనాలు బలహీనపడతాయి. దీని వల్ల వేడి నీరు వెనక్కి అమెరికా తీరం వైపు వెళ్తుంది. ఈ మార్పుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా ఒక చోట అతివృష్టి మరోచోట తీవ్రమైన కరవు ఏర్పడుతుంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం, 2026లో ఏర్పడబోయే ఎల్ నినో గత 140 ఏళ్లలో అత్యంత శక్తివంతమైనదిగా ఉండబోతోంది. యూర్‌కు చెందిన అధునాతన వాతావరణ నమూనాలు దీనిని మెగా ఎల్ నినో గా అభివర్ణిస్తున్నారు. సముద్ర మట్టం ఉష్ణోగ్రతలుగా సాధారణం కంటే చాలా ఎక్కువగా పెరగడం వల్ల దీని ప్రభావం కూడా అంతే తీవ్రంగా ఉండబోతోంది. ఇది 1877 నాటి భయంకరమైన కరవు పరిస్థితులను గుర్తుకు తెచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. భారత్ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలోని దాదాపు 51 శాతం వ్యవసాయ పనులు వర్షంపై ఆధారపడి ఉన్నాయి. సూపర్ ఎల్ నో ప్రభావంతో 2026లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. వర్షాలు సరిగా లేకుంటే పంట దిగుబడి తగ్గి, రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు సరికొత్త రికార్డులను సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తూర్పు, వాయవ్య, దక్షిణ భారత్‌లో సాధారణం కంటే ఎక్కువ వడగాల్పులు వీయవచ్చు. కేవలం పగటిపూట మాత్రమ కాదు, రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం వల్ల మానవ శరీరం చల్లబడే అవకాశం దొరకదు. ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పంట ఉత్పత్తి తగ్గడం వల్ల ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్ని తాకవచ్చు. సాధారణ ఎల్ నినో సమయాల్లోనే ఆహార ధరలు 5 శాతం వరకు పెరుగుతాయి. సూపర్ ఎల్ నినో వస్తే మాత్రం ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపుతుంది. చెట్లు స్థానిక ఉష్ణోగ్రతను 12 డిగ్రీల వరకు తగ్గించ గలవు. కాబట్టి ఉన్న చెట్లను కాపాడుకోవడంతోపాటు కొత్త మొక్కలు నాటడం మంచిది. : ఎండ వేడికి ప్రజలు అబ్బా అంటున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడి భగభగలు. బయటకు వెళితే చమటలు పట్టిస్తున్న వేడి సెగలు .ఇంట్లో ఉంటే ఉక్కపోత సెగలు. ఇదీ వేసవి పరిస్థితి. మధ్యాహ్నం తర్వాత పరిస్థితి మరింత దారుణం. బయటకు వెళితే క్షేమంగా తిరిగి వస్తామా అన్నట్లు ఉంది పరిస్థితి. కొందరు వేడి కారణంగా అనారోగ్యానికి గురవుతుండగా మరికొందరు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోతున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే డజన్ల కొద్దీ వడదెబ్బ మరణాలు సంభవించాయన్న వాస్తవం. ఈ సంక్షోభ తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఏప్రిల్ నెలలోనే ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటిన నేపథ్యంలో మే నెలలో వడదెబ్బ ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రాకపోవడం ఉత్తమం. తగినంత నీరు తాగడం, ఓఆర్ఎస్ వాడటం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, అడవుల సంరక్షణ ద్వారా దీర్ఘకాలికంగా ఇటువంటి వాతావరణ మార్పులను అడ్డుకోవచ్చు. వేసవి వచ్చిన ప్రతిసారి కలవరపెట్టే అంశం వడదెబ్బ. వడదెబ్బ బారిన పడి ప్రతిసారి అనేక మంది ప్రాణాలు కోల్పోతూ ఉండగా తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా ఈసారి కూడా మరణాలు నమోదయ్యాయి. తెలంగాణలో ఏప్రిల్ 25న ఒక్క రోజే ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ వేసవిలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సంభవించిన వడదెబ్బ మరణాల గురించి కచ్చితమైన సమాచారం లేకున్నా వివిధ రాష్ట్రాల్లో రోజూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిసింది. ఇందులో ఎక్కువగా పొలం పనులు చేసేవారు, పని మీద బయటకు వెళ్లిన వారే ఉంటున్నారు. ఏప్రిల్‌లో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల వరకు నమోదయ్యాయి. మే మాసంలో ఎండలు మరింత విరుచుకపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో వడదెబ్బ మరణాలు పెరగవచ్చనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

# యూఏఈ నిర్ణయం వరమా, భారమా?

ఒపెక్ అనేది చమురు ఎగుమతి చేసే దేశాల సమాఖ్య మాత్రమే కాదు; అది ప్రపంచ చమురు ధరలను ప్రభావితం చేసే కీలక వ్యవస్థ. 1960లో స్థాపించిన ఈ సమాఖ్యలో కాలక్రమేణా సభ్యత్వ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, కువైట్, యూఏఈ, అల్జీరియా, లిబియా, నైజీరియా, కాంగో, గబన్, ఈక్వెటోరియల్ గినియా, వెనెజువెలా -- మొత్తం 12 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. 1967లో చేరిన యూఏఈ ఆరు దశాబ్దాలపాటు క్రియాశీలక పాత్ర పోషించిన తర్వాత నిష్క్రమణ దిశగా సాగటం, అంతర్జాతీయ చమురు వ్యవస్థలో ఒక నిర్మాణాత్మక మార్పునకు సంకేతం.

ఈ సమాఖ్య నేరుగా ధరలను నిర్ణయించదు -- కానీ, వాటిని పరోక్షంగా ప్ర భావితం చేస్తుంది. సరఫరా తగ్గితే, డిమాండ్ పెరిగి తదనుగుణంగా ధరలు పెరుగుతాయన్న ది ఆర్థికసూత్రం. దీనిని ఆధారంగా చేసుకున్న ఒపెక్, ఎప్పటికప్పుడు సభ్యదేశాల చమురు ఉత్పత్తిని కోటాల ద్వారా కట్టడి చేస్తూ, ధరలను తనకు అనుకూలంగా ఉండేటట్లు ప్రభావితం చేస్తున్నది. అయితే, దాదాపుగా చమురు అమ్మకాల పైనే ఆధారపడిన ఒపెక్ దేశాలు, తమ ఆదాయం పెంపు కోసం తరచూ కోటాలను ఉల్లంఘిస్తున్నాయి. ఈ కారణంగా, ప్రస్తుతం ఒపెక్ ఒక కఠిన కార్టెల్ కంటే, అంతర్జాతీయ రాజకీయాలను ఎంతో కొంత ప్రభావితం చేయగల వేదికగా రూపుదిద్దుకుంటున్నది. అయినప్పటికీ, చమురు ధరలపై ఇంకా చెప్పుకోదగ్గ ప్రభావాన్ని చూపుతూనే ఉన్నది. తన చమురు నిల్వలు, ఉత్పత్తి-ఎగుమతుల సామర్థ్యం, ఆర్థికపటుత్వం వల్ల సౌదీ అరేబియా ఒపెక్‌లో పెద్దన్న పాత్ర పోషిస్తున్నది. ఆ దేశం ఉత్పత్తి నియంత్రణకు, చమురు ధరల స్థిరీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నది. అదే సమయంలో యూఏఈ తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తహతహలాడుతున్నది. తద్వారా అంతర్జాతీయ చమురు మార్కెట్లలో తన వాటాను పెంచుకొని, ఆర్థిక ఫలితాలను సత్వరమే అందుకోవాలని ఆకాంక్ష. ప్రస్తుతం ఉన్న రోజువారీగా సుమారు 34 లక్షల బ్యారెళ్ల ఉత్పత్తిని 50 లక్షల బ్యారెళ్లకు పెంచుకోవాలని యూఏఈ సంకల్పం. ఇందులో ఒకరిది దూరదృష్టి అయితే, మరొకరిది తక్షణావసరం. భారత్ వంటి చమురు దిగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఈ పరిణామం నిర్ణయాత్మకమైన ప్రభావం చూపుతుంది. యూఏఈ కోటా పరిమితుల నుంచి బయటకు రావటం వల్ల దాని చమురు సరఫరా పెరిగితే, అది ధరలపై రెండు రకాలుగా సానుకూల ప్రభావం చూపుతుంది. ఒకవైపు, మొత్తం చమురు ఉత్పత్తి పెరగటం వల్ల, సహజంగానే ధరలు తగ్గుతాయి. మరోవైపు, యూఏఈ వంటి ప్రధాన ఎగుమతిదారు ఉత్పత్తి నియంత్రణ నుంచి వెలువడడం వల్ల ఒపెక్ సమన్వయ సామర్థ్యం బలహీన పడుతుంది -- దీంతో ధరలపై ఒపెక్ ప్రభావం తగ్గి, అవి మార్కెట్ స్థితిగతులను బట్టి ప్రయాణించే అవకాశం ఉన్నది. అయితే మొత్తం ఒపెక్ ఉత్పత్తిలో యూఏఈ వాటా సుమారు 810 శాతం మాత్రమే ఉండటంతో, చమురు ధరలపై ఈ ప్రభావం పరిమితంగానే ఉంటుంది. భారత్ తన ముడిచమురు అవసరాల్లో సుమారు 8587 శాతం దిగుమతులపై ఆధారపడుతున్నది. ఇటీవలి కాలంలో చమురు దిగుమతి వ్యయం సాలీనా సుమారు వి120150 బిలియన్ల పరిధిలో ఉంటుంది. అంతర్జాతీయంగా బ్యారెల్ ధరలో ప్రతి వి10 మార్పు, భారత దిగుమతి వ్యయాన్ని సుమారు వి1215 బిలియన్ల వరకు ప్రభావితం చేస్తుంది. ఈ మార్పు కేవలం దిగుమతి బిల్లుకే పరిమితం కాకుండా, మారకద్రవ్య లోటు, ద్రవ్యోల్బణం, రూపాయి మారకం విలువ వంటి ముఖ్య ఆర్థిక సూచీలపై ప్రభావం చూపుతుంది. యూఏఈతో ఉన్న భౌగోళిక సామీప్యత ఈ ప్రయోజనాన్ని మరింత సులభతరం చేస్తుంది.

# మే 15 వరకు సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్)**

మే 15 వరకు సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీసు, అటవీ, రవాణా, వైద్య, ఇరిగేషన్, అగ్నిమాపక, విద్యుత్, మత్స్య, ఆర్టీసీ, మిషన్ భగీరథ, దేవాదాయ, పీఆర్, కె ఎం కె తదితర శాఖల అధికారులతో ఎస్పి సంకీర్త్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖలవారిగా చేపట్టిన పనులు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు చలువ పందిళ్లు, బట్టలు మార్చు గదులు, దివ్యాన్ గుల కొరకు బ్యాటరీ ఆపరేటెడ్ వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి సరస్వతి ఘాట్ వరకు బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రహదారుల్లో గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా పరిశీలించి రహదారుల మరమ్మతులు చేపట్టాలని అన్నారు. నదిలోకి వెళ్ళడానికి తాత్కాలిక రహదారి నిర్మాణంతో పాటు క్వయర్ మాట్స్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అలాగే సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. సిబ్బందికి వసతి సౌకర్యం కల్పనకు ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. వ్యర్థాలు తరలింపుకు ట్రాక్టర్లు, బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలని డిపిఓకు సూచించారు. బస్ స్టాండ్ వద్ద విద్యుత్, ప్రయాణికుల కొరకు షెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. హారతి, తెప్పోత్సవం కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని దేవాదాయ అధికారులకు సూచించారు. ఆహ్వాన పత్రికలు తయారు చేయాలని, దేవాలయాన్ని అందంగా విద్యుద్దీకరణ చేయాలని ఆదేశించారు. రెస్క్యూ టీములు ఏర్పాటు చేయాలని తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, రవాణా అధికారి సంధాని, వైద్య శాఖ అధికారి డా మధుసూదన్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, అగ్నిమాపక అధికారి సతీష్ కుమార్, డిపిఓ శ్రీలత, ఆర్టీసీ డిఎం ఇందు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, మత్స శాఖ అధికారి విజయ్ కుమార్, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుసంగ్రామ సదస్సును విజయవంతం చేయండి



**మల్లంపల్లి , మే 05 (తీన్మార్ న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు జరిగే రైతు సంగ్రామ సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ మల్లంపల్లి మండల మాజీ యూత్అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్ పిలుపునివ్వడం జరిగింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా వరంగల్ డిక్లరేషన్ సభలో రైతులకు మోసపూరిత హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు ఇచ్చిన హామీలను మరియు 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయింది. రాష్ట్రంలో రైతులను పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. రైతు డిక్లరేషన్ పేరుతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు వరకు కూడా డిక్లరేషన్ హామీలను అమలు చేయడంలో విఫలం చెందింది. ఇప్పటికీ రాష్ట్రంలో రుణమాఫీ అందని రైతులు ఉన్నారు. కౌలు రైతులను రైతులుగా గుర్తించి వారికి మరియు భూమిలేని వారికి కూడా రైతుబంధు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాటవరసకు కూడా ఆ ఊసేఎత్తడం లేదనిఅన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను గాలికి వదిలేసింది. అప్పుడు యూరియా బస్తాల కోసం ఇబ్బందులు పడితే ఈరోజు ధాన్యం అమ్ముకోవడం కోసం అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. బుక్కెడు నీళ్లు తాగుతూ రక్తాన్ని చెమటగా మార్చి ఎన్నో ఇబ్బందులు పడి పండించిన పంటను కూడా ఈరోజు రైతు అమ్ముకునేపరిస్థితిలో లేడు. పంటలను కొనే దిక్కులేక రైతులు దళారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్న సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నవి. అకాల వర్షాలకు పంటను రోడ్డు మీద పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ గడిపిన రైతుల కన్నీళ్ళకు కారణం కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వల్లనే జరిగింది. ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే తప్ప రైతు ప్రభుత్వం కాదు. దళారులకు మేలు చేయడం కోసమే ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా కల్లాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి మరియు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని బిఆర్ఎస్ పార్టీ రైతు పక్షాన ఎల్లప్పుడు పోరాటానికి సిద్ధంగానేఉంటుందని మొర్రిరాజుయాదవ్ అన్నారు. నిత్యం రైతుల వెంట ఉండేది రైతును రాజుగా మార్చిన ఘనత కలిగిన బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యం. రైతు పక్షపాతి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అందుకు రేపటి రైతు సంగ్రామసదస్సేనాంది అని అన్నారు.కావున ప్రజలందరూ ఈ మోసపూరిత, రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడానికి సదస్సుకు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మల్లంపల్లి మాజీ టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ మూడో వార్డ్ మెంబర్ ఎండి పాషా మరియు జిల్లా యువజన నాయకుడు మహమ్మద్ చోటు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్థులను పట్టుకోవడంలో తెలంగాణ కంటే బీహార్ నయం

## రేవంత్ రెడ్డి హోం మంత్రిగా రాజీనామా చేయాలి

## అక్రమంగా భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ కంపెనీకి విద్యుత్

## విద్యుత్ అధికారులపై బిఆర్ఎస్ ప్రభుత్వంలో ట్రిబ్యునల్ వేస్తం

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 05 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు, క్షీణిస్తున్న శాంతిభద్రతలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పాలనలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ నేతలు పలు కీలక ఆరోపణలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భాగ్యలక్ష్మి మైన్స్ కు కరెంట్ సీఎం రేవంత్ రెడ్డి బావమరిదికి చెందిన 'భాగ్యలక్ష్మి మైన్స్' సంస్థకు ఎలాంటి అనుమతులు లేకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా ఇండస్ట్రియల్ కేటగిరీలో విద్యుత్ కనెక్షన్ ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వానికి నెలకు రూ. 20 లక్షల నష్టం వాటిల్లుతున్నా హైడ్రా ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**నేతలపై కక్ష సాధింపు చర్యలు**

ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌పై కక్షగట్టి ఏకంగా 35 అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న రేవంత్, పొంగులేటిలే జైలులో ఉండాల్సిన వారని వారు తీవ్రంగా విమర్శించారు.

**అదుపు తప్పిన శాంతిభద్రతలు**

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని బీఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని జ్యువెలరీ షాపులో పట్టపగలే తుపాకులతో దోపిడీ జరగడం పోలీసుల వైఫల్యానికి సజీవ సాక్ష్యమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నేరాల డిటెక్షన్ రేటు కేవలం 30 శాతానికి పడిపోయిందని దుయ్యబట్టారు. పోలీసులను ప్రజల రక్షణ కోసం, నేరాలు అరికట్టేందుకు కాకుండా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలపై నిఘా పెట్టడానికే ప్రభుత్వం వాడుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితులకు ప్రభుత్వానిదే బాధ్యత అని, తక్షణమే ముఖ్యమంత్రి, మంత్రులు తమ పదవుల నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ స్పష్టం చేసింది.




## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు గౌరవం వచ్చేలా కృషి చేస్తా

### మంచి నాయకత్వాన్ని పెంచేలా కృషి చేయాలి
### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ, మే 05 (తీన్మార్ న్యూస్):**

మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గ పరిధిలోని సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు గౌరవం వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి,ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. మండల గ్రామ అధ్యక్షుల పదవి ఎవరికి అవకాశం వచ్చినా గౌరవించుకోండి అని,గ్రామాలలోని ప్రతి ఒక్క కార్యకర్త అభిప్రాయాలు తీసుకోవాలి తెలిపారు. జనాభా కులాల మెజార్టీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ కమిటీ వేయాలని సూచించారు.పార్టీని విమర్శిస్తే నాయకులు అవుతారని, ప్రజలు నమ్ముతున్నారని, అలా అనుకుంటే వ్యక్తిత్వాన్ని తగ్గించుకున్నట్లే అవుతారు అన్నారు. ఎవరు అధైర్యపడవద్దు అవకాశాలు రానివారు బాధపడొద్దు అని, అది ఒకరికి అవకాశం లభిస్తుందని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా శుభారంభం




**హనుమకొండ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):**

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో మేళాను శుభారంభం చేశారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి,వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లాల ఆధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ట్యాంక్ బండ్‌ను ఘనంగా ప్రారంభం

### మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభం
### పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, నగర మేయర్, కార్పొరేటర్లు



**వరంగల్ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):**

రూ. 84.20 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన వరంగల్ భద్రకాళి ట్యాంక్ బండ్ ను, అలాగే రాణి రుద్రేమా ఐరన్ విగ్రహాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ సంయుక్తంగా ప్రారంభించారు. ఒకపక్క భద్రకాళి దేవాలయం, విశాలమైన చెరువు, పద్మాక్షి, సిద్దేశ్వరుల కొండలు ఇవన్నీ భద్రకాళి బండ్ పర్యాటకానికి వన్నెతెచ్చేలా ఉన్నాయి. నగర ప్రజలు కుటుంబాలతో కలసి అనంధించడానికి ఇవన్నీ దోహద పడుతాయి. నగరానికి మణిహారంలా ఉన్న భద్రకాళి బండ్ ప్రజలకు అందుబాటులోకి తీసుక రావడం ఆనందంగా ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ కలెక్టర్ మరియు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పాయ్ తో పాటు స్థానిక 11,28,30 డివిజన్ల కార్పొరేటర్లు విజయలక్ష్మి, కంది కల్పన, కోమల ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ఆసక్తి కనబరచాలి

మహబూబాబాద్ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):

మంగళవారం పట్టణంలోని గిరిజన భవన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – రైతువారంలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ స్థాయి పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు అవగాహన సదస్సును జిల్లా ఉద్యాన �& పట్టు పరిశ్రమ శాఖ, టీజీ ఆయిలఫెడ్ , వ్యవసాయ శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన పరిశోధన స్థానం, ఉద్యాన కళాశాల, పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో నిర్వహించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి



వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ గుగులోతు జ్యోతి, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ కమిటీ మదన్ గోపాల్ లోయా, జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి బి. సరిత, జిల్లా సహకార అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బోడె పూడి కిరణ్ కుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస రావు, వార్డ్ కౌన్సిలర్ ఎస్. దిలీప్, ఆయిల్ పామ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వల్లూరి కృష్ణ రెడ్డి, ఆయిల్ పామ్ అభ్యుదయ రైతు డా. యానాల ఇంద్ర సేనా రెడ్డి, ఆయిల్ పామ్ అభ్యుదయ రైతు బొబ్బల యాకూబ్ రెడ్డి, ఆయిల్ పామ్ అభ్యుదయ రైతు మిట్టకంటి ఉపేందర్ రెడ్డి, మల్బరీ అభ్యుదయ రైతు వేం పార్థ సారధి రెడ్డి, ఉద్యాన అధికారి శాంతి ప్రియదర్శిని, వ్యవసాయ అధికారులు తిరుపతి రెడ్డి, అబ్దుల్ మాలిక్, రాజు, పలువురు ఆయిల్ ఫెడ్ విస్తరణ సిబ్బంది, వ్యవసాయ, ఉద్యాన విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

## ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : చర్ల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):

చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సత్యనారాయణపురం గ్రామంలోని పెద్దపల్లి ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం, కొనుగోలు ప్రక్రియ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం సత్యనారాయణపురం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కాకర్లపూడి విజయలక్ష్మి పూర్తి చేసిన ఇల్లు, చినిగిరి రాజు రూఫ్ స్థాయిలో ఉన్న ఇల్లు, కారం నాగరాజు స్లాబ్ దశలో ఉన్న ఇల్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో ఇంజనీరింగ్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతపై సమీక్ష నిర్వహిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడాలని, పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ



దశల్లో కొనసాగుతుండగా, మిగిలిన ఇళ్లకు గ్రౌండింగ్ వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహ వసతి కల్పించడమే లక్ష్యమని, పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. మేటర్నిటీ వార్డు, డయాలసిస్ కేంద్రం, మందుల నిల్వ గది, వంటగది, అవుట్ పేషెంట్ విభాగం తదితర విభాగాలను సందర్శించి సేవల నాణ్యతను తనిఖీ చేశారు. ఓపీ విభాగంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా స్టాక్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని సూచించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యతపై దృష్టి సారిస్తూ శుభ్రతతో కూడిన పోషకాహారం అందించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి అత్యవసర సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకుని, సమయానికి స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కొరత ఉన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిరంతర నీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, శుభ్రత, మౌలిక సదుపాయాలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ముకేశ్ ,ఏ ఓ లావణ్య, మిషన్ భగీరథ ఏఈ లు అరుణ్,రాము, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిడెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్, రవికుమార్, తిరుపతిరావు, జాన్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షా స్వాములకు మహా భిక్ష అన్నదాన కార్యక్రమం

## పాల్గొన్న రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

ములుగు, మే 05 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా కేంద్రంలోని హనుమాన్ భక్త మండలి వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా నగర సంకీర్తన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి సీతక్క ఏర్పాటు చేసిన మహా భిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని హనుమాన్ దీక్షా మాల స్వాములకు అన్నం వడ్డించి బిక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని ములుగు జిల్లా కేంద్రంలో హనుమాన్ భక్త మండలి వారు చాలా అంగరంగ వైభవంగా నగర సంకీర్తన నిర్వహించారని ఈ నగర సంకీర్తనలో హనుమాన్ భక్తులే కాకుండా పట్టణ ప్రజలు, వ్యాపారస్థులు, వివిధ పార్టీల నాయకులు సైతం





పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని హనుమాన్ భక్త మండలి వారికి భవిష్యత్తులో ఎలాంటి సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండలో మెగా రైతు మేళా ప్రారంభం



హనుమకొండ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో మేళాను శుభారంభం చేశారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి,వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లాల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**సాదాబైనామా పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని,ఎప్పటికప్పుడు వస్తున్న దరఖాస్తు లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను స్వీయ నమోదు చేసుకున్న అదనపు కలెక్టర్

ములుగు జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):




ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. కలెక్టరేట్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వీయ గణనలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు https://se.census.gov.in లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రకాశ్, ఎస్ఓ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్‌ను అడ్డుకున్న ఆటో డ్రైవర్

**ఆటోతో ఢీకొట్టి నిలువరించిన తీరు..**
**సీసీటీవీలో వెలుగుచూసిన సాహసం**
**సన్మానించిన నగర సీపీ సజ్జనర్..**
**నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేత**




నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. కత్రతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు. ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు మంగళవారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్ లో ప్రత్యేకంగా సన్మానించారు. ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగం బజార్ జిన్సీ చౌరాహా ప్రాంతంలో శ్రీమతి మంజు ఓమ్లతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్‌పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా గమనించారు.సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్‌ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కిందపడేశారు. ఆ సమయంలో నిందితుడు కత్రతో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు.కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీ వీసీ సజ్జనర్ గారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. “చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది” అని ప్రశంసించారు.

# అక్రమ పశువుల రవాణా గ్యాంగ్ అరెస్ట్

## “రూ.20 లక్షల విలువైన 89 గోవులు స్వాధీనం




**హసన్ పర్తి :** అక్రమంగా పశువులను రవాణా చేస్తూ భారీగా డబ్బులు సంపాదిస్తున్న గ్యాంగ్‌ను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.20 లక్షల విలువ గల 89 గోవులను స్వాధీనం చేసుకొని, వాటిని సంరక్షణ కోసం ధర్మసాగర్ గోశాలకు తరలించారు. కేసుతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు గత కొంతకాలంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తూ వ్యాపారం సాగిస్తున్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకునిభారీగా పశువులను చింతూరు ప్రాంతం నుండి కొనుగోలు చేసి జహీరాబాద్ మార్కెట్‌లో అమ్మేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో మే 2న చింతూరు పశువుల సంతలో సుమారు రూ.11 లక్షల విలువైన 2 ఆవులు, 87 ఎద్దులను కొనుగోలు చేసి, కంటైనర్‌లో ఎక్కించారు.పోలీసులకు చిక్కకుండా బయలుదేరారు.అనుమానంతో కొందరు వ్యక్తులు కంటైనర్ ను వెంబడించారు. వారిని తప్పించుకునే క్రమంలో నిందితులు వారిని గాయపరిచి వారి యొక్క వాహనాన్ని దోపిడి చేసి పశువులతో పాటు అక్కడి నుండి పరారయ్యారు.ఈ ఘటనపై బాధితుడు బానవత్ నాగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు. కేవలం కొన్ని గంటల్లోనే గిర్నిబావి ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 89 గోవులు, ఇన్నోవా కారు, బ్రెజ్జా కారు,పశువుల రవాణా కోసం ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతోంది.ఈ కేసును వేగంగా ఛేదించిన హనుమకొండ ఎసిపి నరసింహరావు,కె యు సిఐ రవికుమార్, యస్ ఐ లు, సిబ్బందిని సెంట్రల్ జోన్ డి సి పి దార కవిత ప్రత్యేకంగా అభినందించారు.

# అస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు




**కరీంనగర్ :** అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ... దగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే అస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు. అస్తమా వచ్చిన వారు జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదని, అస్తమాను త్వరగా గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని తెలిపారు. అస్తమాకు ఇన్‌హేలర్తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా మంచి ఫలితాలు ఉంటాయని, ఇన్‌హేలర్‌పై ఉండే అపోహలు నమ్మవద్దని చెప్పారు. అస్తమాను తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్ల కంటే ఇన్‌హేలర్‌ను వాడడం మంచిదన్నారు. అస్తమా మందులు జీవితాంతం వాడాల్సిన పనిలేదని, ఆ వ్యాధిపై భయం వీడాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ము చల్లగాలికి దూరంగా ఉండడం... పడని వస్తువులు తినకుండా ఉండడంతో ఆస్తమాను దరిచేరకుండా చేయవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సినేషన్తో ఆస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**కొత్తపల్లి:** ఆశా లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో కొత్తపల్లి, గోకవరం పీహెచ్సీల ముందు నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరి లలితమ్మ జయమ్మ మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, ఆశల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రవీణ సుజాత శాంతకుమారి సుబ్బమ్మ శేషమ్మ సరోజ జయమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాల్లో ప్రజా దర్బార్

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్. జి**

**ములుగు జిల్లా, మే 05 (తీన్మార్ న్యూస్):**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్.జి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలోని ాఖూా పాఠశాలలో బుధవారం ఉదయం 8:00 గంటలకు, చిన్నబోయినపల్లి గ్రామంలోని ాూ పాఠశాలలో ఉదయం 10:00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో ఏటూరునాగారం మండలంలోని కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.
ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## కేటీఆర్ క్షమాపణ చెప్పాలి టీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన నాయకులు మంగళవారం మీడియాతో మాట్లాడారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్రు వరంగల్ వచ్చే ముందు పొలిమేర దగ్గర ఆగి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. పదేళ్లు అధికారం ఇస్తే వరంగల్ రైతాంగానికి ఏమీ చేశారో ముందు సమాధానం చెప్పాలి. మీ పదేళ్ల పాలనలో దేవాదుల కూడా పూర్తి చేయలేదు. వరంగల్ కు డెడికెటేడ్ గా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను కూడా తేలేదని అన్నారు. ఇరిగేషన్ కోసం లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసిన మీరు వరంగల్ కు ఏమీ ఇచ్చారు. నర్సంపేట్, మనుకోట వద్ద మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ పెడతామన్నారు. అది ఎక్కడ పెట్టారో చూపించాలి. సూటు, బూటు వేసుకొనే మాజీ ఐటీ మినిస్టర్ కేటీఆర్ కు అగ్రికల్చర్ గురించి ఏమీ తెలుసు. వరంగల్ కు మీరు రావటం అంటే... కేసీఆర్ రాదని సంకేతాలు ఇస్తున్నారా? కాకతీయ కాలంలోనే రామప్ప, పాకాల లాంటి చెరువులతో ఈ ప్రాంతం ఇరిగేషన్ లో అభివృద్ధి చెందింది. కానీ బీఆర్ఎస్ పదేళ్లలో కొన్ని చెరువుల పూడికలు తప్ప ఏం చేయలేదు? వరంగల్, కాజీపేట, హన్మకొండ నగరాల్లో మూడు రోజులకొకసారి కూడా నీళ్లు రాని పరిస్థితి తెచ్చారని అన్నారు. వరంగల్ ను స్మార్ట్ సిటీ చేస్తామని ఆ దిశగా ఎలాంటి పనులు చేపట్టలేదు. హన్మకొండ బస్టాండ్ ను పూర్తిగా బొందలగడ్డగా మార్చేశారు. మీ పిట్టల దొర మాటలతో మా వరంగల్ బిడ్డలను మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు కాకతీయ యూనివర్సిటీలో ఉద్యమకారులను పట్టించుకోని వ్యక్తి కేటీఆర్. ఇప్పుడు రైతు సభ అంటూ మళ్లీ వరంగల్ కు వస్తున్నావా? కాకతీయ యూని వర్సిటీకి కనీసం రూపాయి కూడా ఇవ్వని మీరు వరంగల్ ఎందుకు వస్తున్నారు? అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని చెప్పి ఆ హామీ ఎందుకు పట్టించు కోలేదు. కాకతీయ యూనివర్సిటీకి నిధులు కేటాయిస్తే విద్యావంతులు పుట్టుకొస్తారని వర్సిటీని ఆగం చేశారు. కాకతీయలో కనీసం ఒక్క హాస్టల్ భవనాన్ని కూడా మీ హయాంలో కట్టించలేదు. ఎల్కతుర్తిలో ఐఐటీ కట్టిస్తానని అన్నావ్. ఎక్కడ కట్టించావో చెప్పాలి? వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏమైంది? బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కాకతీయ వర్సిటీ భూములను ఆక్రమించుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోంది. ఉద్యమానికి ఊపిరి పోసిన వరంగల్ ను ఆగం చేసిందే బీఆర్ఎస్. మళ్లీ ఏ మొఖం పెట్టుకోని వస్తున్నారో కేటీఆర్ సమాధానం చెప్పాలని నిలదీసారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాలి

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**హైద్రాబాద్ :** యావత్ ప్రపంచం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు మోదీకి ఘనస్వాగతం పలకాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరరు. బెంగాల్ లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అంటున్నారు. దీనికి రాహుల్ గాంధీ కూడా మద్దతు తెలిపాడు. ఓటు చోరి చేసేటోళ్లే చోరీ గురించి మాట్లాడుతున్నారు. వీళ్ళందరికీ చోరీ అలవాటే. అప్పుడు గెలిచారు, ఇప్పుడు వారి చోరీ నడవట్లేదు. ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పుని అంగీకరించాలి, ప్రజలను అవమానపరిచే మాటలు మాట్లాడడం మంచిది కాదు.ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తివంతమైనది, సర్వోత్తమైనది. దానిని అవమాన పరుస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడమా?మూడు సార్లు మమతా గెలిచినప్పుడు మేం ఏమైనా అన్నామా? ప్రజా తీర్పును గౌరవించాం. కానీ వాళ్లు ఓడిపోతే ఈవీఎంలు, ఈసీఐ, దేశాన్ని నిందిస్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

## క్రీడా సంఘాలకు సహకరిస్తాం మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి

**హైద్రాబాద్ :** రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కొరకు క్రీడా సంఘాలు నిర్వహించే అన్ని కార్యక్రమాల విజయవంతనికి సంపూర్ణంగా సహకరిస్తామని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ శివసేనారెడ్డిలు తెలిపారు. ఎల్ బి స్టేడియంలో 09 ఽ 10 మే 2026 నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌అధికారిక బ్రోచర్‌ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కె. శివసేన రెడ్డి ఆవిష్కరించారు. ఈ చాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. మహిపాల్ , ఆర్ఆర్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం. నర్సింగ్ రావు, హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం. ప్రవీణ్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సంతోష్ పాల్గొని, తెలంగాణలో కిక్‌బాక్సింగ్ అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహం మరియు సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం

**హన్మకొండ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, రైతు వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ, ధనసరి సీతక్క ప్రారంభించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ఎన్నికల వాగ్ధానంగా నాడు ఏఐసిసి అగ్ర నాయకులు, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ సభ నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ రైతు పక్షపాతి ప్రభుత్వంగా పరిపాలనం దిస్తున్నాం. రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, ఎకరాకు రూ.12,000 రైతు భరోసా దశాబ్దాల భూ సమస్యల పరిష్కారానికి “భూభారతి” వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతు వారోత్సవాల్లో బాగంగా మే 5, 6, 7 తేదీలలో నిర్వహిస్తున్న ఈ రైతు మేళాలో రైతులకు అవసరమైన యాంత్రిక పరికరాలను సబ్సీడీపై అందిస్తున్నాం. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నాను. రైతు మేళా వేదికగా భూసార పరీక్షలు నిర్వహించిన అధికారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. మద్ధతు ధర అడిగినందుకు ఖమ్మంలో

# ‘తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయా’ మోహన్ బాబు ఎమోషనల్




టాలీవుడ్ నటుడు, హీరో మోహన్ బాబు ప్రస్తుతం నాని హీరోగా వస్తోన్న ది ప్యారడైజ్ మూవీలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో అభిమానులను మెప్పించనున్నారు. ఇటీవలే మోహన్ బాబు క్యారెక్టర్ సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. దాదాపు 32 ఏళ్ల తర్వాత విలన్ పాత్రలో కనిపించనుండడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఆగస్టు 21 ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా సంగతి పక్కనపెడితే మోహన్ బాబు డైరెక్టర్స్ డే 2026 ఈవెంట్‌కు హాజరయ్యారు. దివంగత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు. దాసరి నారాయణరావును తలచుకుని ఎమోషనలయ్యారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన బర్త్ డేను మనం సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ.. చాలా బాధకరమైన రోజేనని అన్నారు. తండ్రి లాంటి వ్యక్తిని నేను కోల్పోయాననే బాధ నాకు జీవితమంతా ఉంటుందని తెలిపారు. ఎక్కడో ఉన్న నన్ను ఇండస్ట్రీకి తీసుకువచ్చి మోహన్‌బాబుగా ఈ స్థాయికి తీసుకొచ్చారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జనరేషన్ వాళ్లకు చాలామందికి డైరెక్టర్ అనే పదానికి అర్థం తెలియదు.. దర్శకుడు అనే పదానికి సరైన అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి నారాయణరావుగారే అన్నారు.

# క్రిస్టోఫర్ నోలన్ ‘ద ఒడిస్సీ’ తెలుగు ట్రైలర్



క్రిస్టోఫర్ నోలన్ పేరు చెబితే మూవీ లవర్స్ ఎగ్జైట్ అయిపోతారు. ఎందుకంటే ఈ దర్శకుడు తీసే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక పట్టానా అర్థం కావనే కామెంట్స్ వినిపిస్తాయి గానీ సూపర్ హిట్ అవడంతో పాటు వేల కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ. ఈయన చేసిన లేటెస్ట్ మూవీ ‘ద ఒడిస్సీ’. జూలై 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ కొత్తది రిలీజ్ చేశారు. ఇది విజువల్ వండర్‌లా ఉంటూ మూవీపై హైప్ పెంచుతోంది. ఒడియన్ అనే రాజు జీవితం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో ఒడియన్ పాత్రలో మ్యాట్ డామన్, పెనెలోపీగా అన్నా హాత్వే, టెలిమాకస్‌గా టామ్ హోలండ్ కనిపించనున్నారు. రాబర్ట్ ప్యాటిన్‌సన్, ఛార్లెజ్ థెరోన్ కూడా కీలక పాత్రలు చేశారు. ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోనూ ఈ మూవీని డబ్బింగ్ చేసి రిలీజ్ చేయబోతున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో మొత్తం షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ట్రైలర్ బట్టి చూస్తే ఒడియన్ అనే రాజు, ఓ యుద్ధంలో పాల్గొనేందుకు తన రాజ్యాన్ని, భార్య కొడుకుని వదిలి మరో చోటకు వెళ్తాడు. యుద్ధం గెలిచి తిరిగొస్తుంటే సముద్రంలో ఇతడి సైన్యం ప్రయాణిస్తున్న ఓడ ప్రమాదానికి గురవుతుంది. కానీ ఒడియన్ రాజు ప్రాణాలు దక్కించుకుంటాడు. తర్వాత ఏమైంది? భార్య–కొడుకుని కలిశాడా అనేది మిగతా స్టోరీ. ప్రాచీన కవి హోమర్ రాసిన ‘ద ఒడిస్సీ’ పుస్తకం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు.



## ‘జన నాయగన్’కి శాపమే వరమైంది.. కనక వర్షం గ్యారెంటీ!

ఏది జరిగినా మన మంచికే అనుకునే మనసు ఉంటే...ప్రతి కష్టం ఒక పాఠం అవుతుంది... ప్రతి ఓటమి ఒక అవకాశంగా మారుతుంది. ఇప్పుడు దళపతి విజయ్ విషయంలో ఇదే జరిగింది. ఎన్నికల ముందు ఆయనకు వరుస ఇబ్బందులు ఎదురయ్యాయి. భార్య సంగీతతో విడాకులు వివాదం.. మరోవైపు ప్రచారంలో తొక్కిసలాటలు, ఇంకోవైపు తన చివరి చిత్రం విడుదల వాయిదా పడడం.. ఇవన్నీ తట్టుకొని అలుపెరగకుండా ప్రచారం చేసి.. చివరకు రాజకీయ ప్రభంజనం సృష్టించాడు. తమిళనాడు రాష్ట్రానికి ఆయన సీఎం అయ్యే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న ఏకైక సినిమా ‘జన నాయగన్’ కాబట్టి.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం కూడా ఖాయమే.

**ఆలస్యమే అమృతం..**

ఆలస్యం అయితే అమృతం కూడా విషం అవుతుందంటారు. నిజమే కానీ ‘జన నాయగన్’ విషయంలో మాత్రం ఆలస్యమే అమృతం అయ్యేలా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కావాల్సింది. కానీ పలు కారణాలతో వాయిదా పడింది. ఎన్నికల ముందు రిలీజ్ అయితే.. కొంతవరకు పొలిటికల్ కెరీర్‌కి కూడా ప్లస్ అవుతుందని విజయ్ భావించాడు. కానీ అది జరగలేదు. వాయిదా పడడమే కాదు.. అందులోని కొన్ని సన్నివేశాలు కూడా లీకయ్యాయి. ఓటీటీ బిజినెస్ కూడా చేజారిపోయింది. ఇక జన నాయగన్ రిలీజ్ అవుతుందో లేదో అని చాలా మంది అనుకున్నారు. కానీ నిన్నటి ఫలితాలు అందరి అంచనాలను తలకిందులు చేసింది. 108 స్థానాల్లో టీవీకే పార్టీ గెలిచి.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. విజయ్ సీఎం అయిన తర్వాత జననాయగన్ విడుదల అవ్వడం ఖాయం. అప్పుడు ఈ సినిమాకు వచ్చే హైప్, క్రేజ్ వేరే లెవెల్ ఉంటుంది.

## ఎట్టకేలకు శుభవార్త చెప్పిన పటాస్ ప్రవీణ్



తెలుగులో రియాలిటీ షోలతో చాలాజంటలు పాపులారిటీ సంపాదించాయి. అలాంటి వాటిలో ప్రవీణ్–ఫైమా జోడీ ఒకటి. కలిసి స్కిట్స్ చేశారు. యూట్యూబ్ వ్లాగ్స్ కూడా చేశారు. ఒకరిపై ఒకరు ప్రేమ చూపించారు. దీంతో వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. త్వరలో పెళ్లి చేసుకుంటారేమో అని అంతా అనుకున్నారు. కానీ ఫైమా తన జీవితంలో ప్రవీణ్ అనే మరో వ్యక్తి ఉన్నాడని అతడే తన ప్రియుడి అని సోషల్ మీడియాలో వెల్లడించింది. ఫైమాతో కలిసి నటించిన ప్రవీణ్ విషయానికొస్తే ఇప్పుడు మరో నటితో నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చాడు. పలు ఆల్బమ్ సాంగ్స్‌లో చేసిన వంశిత అనే అమ్మాయితో పటాస్ ప్రవీణ్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలని తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు. దీంతో తోటి కమెడియన్స్ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలో పెళ్లి వార్త కూడా చెప్పే అవకాశముంది. ప్రవీణ్ పెళ్లి చేసుకోబోతున్న వంశిత.. బంధువుల అమ్మాయి అని అంటున్నారు. పటాస్ ప్రవీణ్ విషయానికొస్తే చిన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో తండ్రి కూడా చనిపోయాడు. ఇతడికి ఓ అన్న ఉన్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోబోతున్నాడు.

# ‘టాక్సిక్’లో బోల్డ్ సీన్స్ వివాదం కియారా అద్వానీ క్లారిటీతో పుకార్లకు చెక్



కన్నడ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘టాక్సిక్’ చుట్టూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ పాత్రకు సంబంధించిన బోల్డ్ సన్నివేశాలపై వచ్చిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాలో తనపై చిత్రీకరించిన కొన్ని హాట్ సీన్స్‌ను తొలగించమని లేదా మార్చాలని కియారా మేకర్స్‌ను కోరిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. టీజర్‌లో కనిపించిన గ్లామరస్ విజువల్స్ కారణంగా ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. దీంతో సినిమాలో ఘాటైన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయన్న అంచనాలు ప్రేక్షకుల్లో పెరిగాయి. అయితే ఈ మొత్తం ప్రచారంపై కియారా అద్వానీ స్వయంగా స్పందిస్తూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించిన ఆమె.. “నేను ఎలాంటి సన్నివేశాల విషయంలోనూ మార్పులు కోరలేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమైన పుకార్లే” అని పేర్కొంది. దీంతో ఈ వివాదానికి పూర్తిగా తెరపడినట్లైంది. ఈ చిత్రం టీజర్ విడుదలైనప్పటి నుంచి కియారా పాత్ర చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా కథపై కూడా ఆసక్తిని పెంచింది. అయితే అధికారిక సమాచారం లేకుండానే పుట్టుకొచ్చిన ఊహాగానాలు ఒక్కసారిగా వైరల్ కావడం ఈ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. యష్ -- కియారా కాంబినేషన్ కూడా సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది. మొదట ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తుతం కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. అభిమానులు ఈ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో ధృవీకరించని వార్తలు ఎంత వేగంగా వ్యాప్తి చెందుతాయో ‘టాక్సిక్’ వివాదం మరోసారి నిరూపించింది. అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వార్తలను నమ్మడంలో జాగ్రత్త అవసరమని ఈ సంఘటన సూచిస్తోంది .

Editor, Publisher & Owner by Reddy Shekar, 3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463